# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 272, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -30 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## అంతా భూ దోపిడీదారులే..



అమరావతి, జనవరి 29: వైసీపీ నేతలు భూ అక్రమాలకు అడ్డే లేదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన భూ దోపిడీపై ఇవాళ బయటకు వచ్చింది కొంతే అని.. జగన్, పెద్దిరెడ్డి, సజ్జల, విజయసాయి ఇలా అంతా భూదోపిడీదారులే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్రను కొల్లగొట్టిన విజయసాయి ఇటీవలే రాజీనామా ప్రకటించారన్నారు. పెద్దిరెడ్డితో పాటు అందరి భూభాగోతాలు త్వరలోనే బయటకు వస్తాయని తెలిపారు.

## జగన్ జల్సాలకు రూ. 19,871 కోట్ల ప్రజా ధనం వృథా చేశారు: మంత్రి గొట్టిపాటి రవి



- జగన్ కుటుంబం 8 లక్షల కోట్లు దోచుకుందన్న గొట్టిపాటి
- జగన్ తిన్న ఎగ్ పఫ్ ల ఖర్చే రూ. 3 కోట్లు అని విమర్శ
- రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని పరిస్థితి నెలకొందని వెల్లడి

వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీలో ఆర్థిక విధ్వంసం జరిగిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

## జాతీయ క్రీడల జరుగుతోన్న వేళ.. ఏపీ హైకోర్టు కీలక తీర్పు



అమరావతి, జనవరి 29: రాష్ట్ర ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పురుషోత్తం నియామకంపై గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌ను ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం సస్పెండ్ చేసింది. గతంలో తనను తానే ఏపీ ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పురుషోత్తం ప్రకటించుకొన్నారు. ఈ నియామకాన్ని సవాల్ చేస్తూ.. ఏపీ కబడ్డీ సెక్రటరీ శ్రీకాంత్‌తోపాటు పలు క్రీడా సంఘాలకు చెందిన వారు

## అసర్ నివేదికతో విద్యావ్యవస్థలో విధ్వంసం బయటపడింది: మంత్రి నారా లోకేశ్



- దేశంలోని విద్యా ప్రమాణాలపై అసర్ నివేదిక
- 2022-24 మధ్య ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయన్న అసర్
- జగన్ పై మంత్రి నారా లోకేశ్ విమర్శనాస్త్రాలు

అమరావతి: దేశంలోని విద్యా ప్రమాణాలపై యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ వెలువడడం తెలిసిందే. 2022-24 మధ్య కాలంలో ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయని అసర్ స్పష్టం చేసింది. దీనిపై ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు.

## మీ వాట్సాప్ ఉంటే చాలు..
# మీ ఫోన్‌లోనే ప్రభుత్వం

- రేపు వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభించనున్న మంత్రి లోకేశ్
- మొదటి దఫాలో పౌరులకు అందుబాటులోకి వివిధ రకాల సేవలు
- గతేడాది మెటాతో ఒప్పందం
- రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది.



వివరాలు 2లో..

వాట్సాప్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రభుత్వం రేపటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో సీఎం సమీక్షించారు. రేపు (జనవరి 30) వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సమీక్షలో సీఎస్ కె.విజయానంద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మొదటి విడతగా పౌరులకు 161 రకాల సేవలను ప్రభుత్వం వాట్సాప్ ద్వారా అందించనుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను పొందాలనుకునే వారు ఏ విధంగా ఆప్షన్‌లను ఎంచుకుంటారనే దానిపై సీఎంకు అధికారులు వివరించారు. రెండవ విడతలో

## జగన్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనం.. అసర్ నివేదికపై మంత్రి నారా లోకేష్ స్పందన..



- పబ్లిసిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేశారే తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని
- వైసీపీ పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదిక స్పష్టంగా వెల్లడించిందని
- మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం,

జగన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం జాతీయ సర్వే సంస్థ అసర్ నివేదికతో బయటపడిందని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రచారంలో మేనమామ అని చెప్పుకున్న జగన్, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని అన్నారు. పబ్లిసిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేశారే తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని విమర్శించారు. 2018లో నాటి టీడీపీ హయాంలో

## యమునా నదిపై కేజ్రీవాల్ వ్యాఖ్యల మీద కేసు నమోదు చేస్తాం: హర్యానా మంత్రి



2లో

- యమునా నదిని హర్యానా బీజేపీ ప్రభుత్వం విషపూరితం చేస్తోందన్న కేజ్రీవాల్
- కేజ్రీవాల్ అసంబద్ధమైన ఆరోపణలు చేశారన్న మంత్రి విపుల్ గోయల్
- నీటిని కలుషితం చేయడం జలఉగ్రవాదమన్న అతిషి

## జగన్ క్వాష్ పిటిషన్ పై విచారణ వాయిదా

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో మంత్రి నారాయణపై ఒక పత్రికలో వార్తలు

తన పరువుకు భంగం కలిగేలా ఉన్నాయంటూ పరువునష్టం దావా వేసిన నారాయణ

నేడు క్వాష్ పిటిషన్ ను విచారించిన ఏపీ హైకోరు



తనపై నమోదైన పరువునష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ వైసీపీ అధినేత జగన్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై విచారణను ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. జగన్ పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని మంత్రి నారాయణ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోర్టును కోరారు. జగన్ తరపు న్యాయవాది, మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ తన వాదనలు వినిపిస్తూ వరుసగా విచారణకు సమయం అడుగుతున్నారని... పిటిషన్ పై రెగ్యులర్ విచారణ జరపాలని కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది. పరువునష్టం కేసు వివరాల్లోకి వెళితే... అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్పుల వెనుక అప్పటి మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ పాత్ర ఉందంటూ ఒక పత్రికలో కథనాలు వచ్చాయి. సదరు పత్రిక కథనాలతో తన పరువుకు భంగం వాటిల్లిందని విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో నారాయణ దావా వేశారు. దీనిపై ఆ కోర్టులో విచారణ జరిగింది. విచారణకు హాజరు కావాలంటూ జగన్ కు కోర్టు పలుమార్లు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన కోర్టుకు హాజరు కాలేదు. ఆ తర్వాత కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## కుంభమేళా తొక్కిసలాట బాధాకరం : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- తొక్కిసలాటలో 20 మంది యాత్రికులు చనిపోవడం బాధించిందన్న పవన్
- ఇదొక దురదృష్టకర ఘటన అని పేర్కొన్న జనసేనాని
- తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లినవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈరోజు తెల్లవారుజామున తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 20 మంది వరకు యాత్రికులు చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. ఈ తొక్కిలాట ఘటనపై తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరమని, 20 మంది చనిపోవడం ఆవేదనకు గురి చేసిందన్నారు. మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. ఇదొక దురదృష్టకర ఘటన అని పవన్ పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లిన వారు అధికారుల సూచనలు పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తొక్కిసలాటలో చనిపోయిన మృతుల కుటుంబాలకు జనసేనాని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## తభారత్‌లో అత్యంత సంపన్న పార్టీగా బీజేపీ..! ప్రతిపక్ష కాంగ్రెస్ ఖాతాలో ఎంత సొత్తు ఉందో



తెలుసా..?

- దేశంలోనే అత్యంత సంపన్న పార్టీగా నిలిచింది.
- 2023-24లో లోక్‌సభ ఎన్నికలు ప్రకటించిన సమయంలో బీజేపీ రూ.1,754.06 కోట్లు ఖర్చు చేసింది.
- ప్రస్తుతం నిషేధించిన ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీజేపీకి రూ.1,685.69 కోట్లు స్వచ్ఛంద విరాళాలు

## పంచాయితీ ఎన్నికలపై ప్రభుత్వం తర్జన భర్జన

రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది.

ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది






హైదరాబాద్, జనవరి 29: పంచాయితీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జనభర్జనకు గురవుతోంది. డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో

## కుంభమేళా తొక్కిసలాటలో 14 మంది మృతి..



సీఎం యోగితో 3 సార్లు మాట్లాడిన మోదీ

తొక్కిసలాటలో 14 మంది మృతిచెందారు.

50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది.

తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు

ప్రయాగ్‌రాజ్: కుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్నారు.

## చాగంటి కోటేశ్వరరావుకు తిరుమలలో అవమానం అంటూ ప్రచారం ...

- ఇటీవల చాగంటికి తిరుమలలో అవమానం అంటూ కథనాలు
- పలు యూట్యూబ్ చానళ్లపై పోలీసులకు టీటీడీ ఫిర్యాదు
- కేసు నమోదు చేసుకున్న తిరుపతి పోలీసులు



ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావుకు తిరుమలలో అవమానం జరిగిందంటూ ఇటీవల విపరీతంగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తీవ్రంగా పరిగణించింది. చాగంటికి తిరుమలలో అవమానం అంటూ ప్రచారం చేసినవారిపై టీటీడీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే దయల్ న్యూస్, పోస్ట్ 360, జర్నలిస్ట్ వైఎన్ఆర్ అనే యూట్యూబ్ చానళ్ల నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతినేలా వాస్తవాలను వక్రీకరించి, దురుద్దేశంతో తప్పుడు కథనాలను ప్రచారం చేసినందుకు పోలీసులకు ఫిర్యాదు చేశామని... ఢిల్లీ, విజయవాడలో ఉన్న ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ)కి కూడా ఫిర్యాదు చేశామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. అంతేకాకుండా, విష ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ యూట్యూబ్ మేనేజ్ మెంట్ కు కూడా టీటీడీ ఫిర్యాదు చేసిందని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావుకు ఉన్న క్యాబినెట్ హోదా ప్రోటోకాల్ ప్రివిలేజ్ ప్రకారం జనవరి 14న ఆయనకు టీటీడీ శ్రీవారి దర్శన ఏర్పాట్లను చేసిందని బీఆర్ నాయుడు వివరించారు. కానీ దీనిపై కొందరు దుష్ప్రచారం చేశారని పేర్కొన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా... ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రతిష్ఠ ఉన్న టీటీడీని పలుచన చేసేలా దుష్ప్రచారం చేసే వారిపై టీటీడీ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

## జగన్ జల్సాలకు రూ. 19,871 కోట్ల
## ప్రజా ధనం వృథా చేశారు: మంత్రి గొట్టిపాటి రవి

మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. జగన్ రెడ్డి కుటుంబం రూ. 8 లక్షల కోట్లు దోచుకుందని అన్నారు. జగన్ జల్సాలు, దుబారాలకు రూ, 19,871 కోట్ల ప్రజా ధనం వృథా చేశారని దుయ్యబట్టారు. జగన్ తిన్న ఎగ్ పఫ్ ల ఖర్చే అక్షరాలా రూ. 3 కోట్లు అని చెప్పారు. ప్రచార పిచ్చితో ఒక పత్రికకు రూ. 1,600 కోట్లు కట్టబెట్టారని విమర్శించారు. ధాన్యం బకాయిలు, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్లకు వైసీపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 22 వేల కోట్ల బకాయిలను తమ కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని పరిస్థితి నెలకొందని చెప్పారు. జగన్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం ఏడాదికి రూ. 71 వేల కోట్ల అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తోందని తెలిపారు.

## యమునా నదిపై కేజ్రీవాల్ వ్యాఖ్యల
## మీద కేసు నమోదు చేస్తాం: హర్యానా మంత్రి

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం కేసు నమోదు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి విపుల్ గోయల్ తెలిపారు. యమునా నదిని బీజేపీ ప్రభుత్వం విషపూరితం చేస్తోందని కేజ్రీవాల్ చేసిన నిరాధార ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వంపై కేజ్రీవాల్ చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల హర్యానా, ఢిల్లీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ఆయన నిరాధార ఆరోపణలు చేస్తుంటే ఉపేక్షించేది లేదన్నారు. దీనికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేజ్రీవాల్ మాటలు అవాస్తవమని నిరూపిస్తామని వ్యాఖ్యానించారు. హర్యానాలోని అధికార బీజేపీ యమునా నదిలోకి కావాలనే పారిశ్రామిక వ్యర్థాలను వదులుతోందని కేజ్రీవాల్ నిన్న ఆరోపించారు. నదిలో విషం కలపడం ద్వారా ప్రజలను హతమార్చాలని చూస్తోందని అన్నారు. ఉద్దేశపూర్వకంగా పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ సీఎం అతిశీ కూడా తీవ్ర విమర్శలు చేశారు. యమునను కలుషితం చేయడం 'జల ఉగ్రవాదం'గా ఆమె అభివర్ణించారు.

## కుంభమేళా తొక్కిసలాటలో 14 మంది మృతి..
## సీఎం యోగితో 3 సార్లు మాట్లాడిన మోదీ

మొదటి పేజి తరువాయి

అయితే ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 14 మంది మృతిచెందారు. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించనున్నారు. మహాకుంభ్ పరిస్థితిపై ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగితో ఇవాళ మాట్లాడారు. ఇప్పటికే మూడు సార్లు మాట్లాడిన అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. కుంభమేళా పరిస్థితి పై ప్రధాని మోదీ సమీక్షిస్తూనే ఉన్నారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రధాని ఆదేశించారు. యూపీ ప్రభుత్వ అధికారులతో ఆయన టచ్‌లోనే ఉన్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన చర్యల్ని ఆయన సూచిస్తున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. అయితే ఇవాళ ఉదయం 10 గంటల తర్వాత అకాడాలు అమృత స్నానానికి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా యూపీ సీఎంతో పరిస్థితి గురించి తెలుసుకున్నారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు ప్రక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## మీ వాట్సాప్ ఉంటే చాలు.. మీ ఫోన్‌లోనే ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఎనర్జీ, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 రకాల సేవలను ప్రవేశపెట్టనుంది. దేశంలోనే మొదటిసారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అదే విధంగా పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ఆ దిశగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది.

## అసర్ నివేదికతో విద్యావ్యవస్థలో
## విధ్వంసం బయటపడింది: మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి



జాతీయ సర్వే సంస్థ అసర్ నివేదికతో జగన్ రెడ్డి గారి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం బయటపడిందని తెలిపారు. ఆయన ప్రచారానికి మేనమామ, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని ఎద్దేవా చేశారు. పబ్లిసిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేశారే తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని తేటతెల్లం అయ్యిందని లోకేశ్ విమర్శించారు. "2018లో నాటి టీడీపీ హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు వైసీపీ పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో స్పష్టంగా వెల్లడించింది. అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు, తగ్గిన హాజరు శాతం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం... ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయి. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొంది. విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు గత ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నాను. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికాను. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు అని పక్కా లెక్కలు తీయడం దగ్గర మొదలుపెట్టి... మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య, విద్యార్థులను క్రీడలతో సహా ఇతర రంగాల్లో ప్రోత్సహించే గైడెన్స్ ఇవ్వడం, కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం వరకూ అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నాం. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నాం" అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

## కేజ్రీవాల్ సంచలన ఆరోపణ...
## యమునా నది నీటిని తాగిన హర్యానా ముఖ్యమంత్రి

**బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా యమునా నదిని విషపూరితం చేస్తోందన్న కేజ్రీవాల్**

**హర్యానా-ఢిల్లీ సరిహద్దుల్లోని పల్లా గ్రామంలో నీటిని తాగిన బీజేపీ సీఎం**

**ఎలాంటి అనుమానాలు లేకుండా తాను నీటిని తాగానన్న నాయబ్ సింగ్ సైని**



హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ యమునా నది నీటిని తాగారు. యమునా జలాలను హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విషపూరితం చేస్తోందని అరవింద్ కేజ్రీవాల్, ఇతర ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల ఆరోపణల నేపథ్యంలో ఆయన ఈ చర్యకు ఉపక్రమించారు. హైర్యానా-ఢిల్లీ సరిహద్దుల్లోని పల్లా గ్రామంలో యమునా నది వద్ద ఆయన నదీ ప్రవాహంలోని నీటిని దోసిలిలోకి తీసుకుని తాగారు. ఆ తర్వాత ఆ నీటిని తన తలపై కూడా చల్లుకున్నారు. అనంతరం హర్యానా సీఎం మాట్లాడుతూ, ఎలాంటి సందేహాలు లేకుండా తాను ఈ నీటిని తాగానన్నారు. ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిశీ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు అబద్ధాలు ప్రజల్లో పనిచేయడం లేదన్నారు.

మొదటి పేజి తరువాయి

సూపర్ సిక్స్ హామీల్లో భాగమైన ఫించన్ పెంపు, ఉచిత సిలిండర్ల అమలు, డీఎస్సీ ప్రకటన చేయటంతో పాటు సూపర్ 6లో లేని పథకాలు అమలు జగన్‌కు కనిపించట్లేదన్నారు. జగన్‌ను నమ్మక ఆ పార్టీ నేతలే బయటకు వస్తున్నప్పుడు ఇక ప్రజలకెక్కడ నమ్మకం ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వనంత పెద్ద మొత్తంలో ఫించన్ ఇచ్చేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే అని మంత్రి డోలా అన్నారు.

### మనవడిని రెచ్చగొట్టిన నాయనమ్మ..
### సూర్యాపేట పరువు హత్య కేసులో ట్విస్ట్
### అప్పుల్లోనూ చేతి వాటం: గొట్టిపాటి

అమరావతి: గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి కుటుంబం రూ.8 లక్షల కోట్లు దోచుకుందని ఆరోపించారు. జగన్ దుబారా, జల్సాలకు ప్రభుత్వ ధనం రూ.19,871 కోట్లు వృధా చేశారన్నారు. ప్రచార పిచ్చితో సాక్షి పత్రికకు రూ. 1,600 కోట్ల ప్రజాధనాన్ని కట్టబెట్టారని మండిపడ్డార. జగన్ రెడ్డి బొక్కేసిన ఎగ్ పఫ్‌ల ఖర్చే అక్షరాలా రూ. 3 కోట్లు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇవన్నీ చాలవన్నట్లు అభివృద్ధి పేరుతో చేసిన అప్పుల్లోనూ చేతి వాటం చూపారన్నారు. రూ. పది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్రాన్ని జగన్ రెడ్డి సర్వనాశనం చేశారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆరోగ్య శ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజ్ రియంబర్స్‌మెంట్‌కు జగన్ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 22 వేల కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపుపాలన కారణంగా రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని దుస్థితి దాపురించిందన్నారు. జగన్ రెడ్డి చేసిన అప్పులకు కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ. 71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తోందని మంత్రి చెప్పుకొచ్చారు.

## అంతా భూ దోపిడీదారులే..



### ఆ అప్పులు ఎందుకు చేశారో తెలీదు: జీవీ

పల్నాడు జిల్లా: జగన్ స్వార్థ రాజకీయం కోసం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విమర్శలు గుప్పించారు. 2014-19లో సీఎంగా చంద్రబాబు వేసిన పునాదులను కుప్పకూల్చిన విధ్వంసకారి జగన్ అంటూ మండిపడ్డారు. రూ.10.50 లక్షల కోట్ల అప్పులు ఎందుకు తెచ్చారో... ఏం చేశారో కూడా తెలియని దుస్థితి నెలకొంది. అప్పులు, పెండింగ్ బకాయిలతో జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారన్నారు. బడ్జెట్ 3 లక్షల కోట్లు అయితే జగన్ అప్పులకు ఏడాదికి 71 వేల కోట్లు చెల్లించాల్సి వస్తోందన్నారు. విలాసాలు, సొంత పత్రిక, టీవీకి ప్రకటనలు, పార్టీ అవసరాలకు రాష్ట్రాన్ని దివాళా తీయించారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ధాన్యం బకాయిలు చెల్లించింది తమ ప్రభుత్వం కాదా అని జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు.

## జాతీయ క్రీడల జరుగుతోన్న వేళ.. ఏపీ హైకోర్టు కీలక తీర్పు

మొదటి పేజి తరువాయి

ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో ఫెడరేషన్, ఏపీ కబడ్డీ క్రీడా సంఘాలకు ప్రభుత్వ గుర్తింపుతోపాటు ఫెడరేషన్ గుర్తింపు ఉందని ప్రధాన న్యాయమూర్తి దృష్టికి పిటిషనర్ తరపు న్యాయవాది గంటా రామారావు తీసుకు వెళ్లారు. పురుషోత్తంకు ఎటువంటి గుర్తింపు లేదన్న ఈ సందర్భంగా ప్రధాని న్యాయమూర్తి ఎదుట పిటిషనర్ తరపు న్యాయవాది స్పష్టం చేశారు. అనంతరం పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఏకీభవించారు. అలాగే క్రీడాకారులకు ప్రభుత్వం ఎటువంటి సహకారం అందిస్తుందంటూ న్యాయమూర్తి ప్రశ్నించగా.. జాతీయ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ట్రావెలింగ్ ఎలవెన్స్, డైట్ అలవెన్స్, కోచింగ్, క్యాంపుల నిధులతోపాటు క్రీడా పరికరాలను సైతం ఏపీ ప్రభుత్వం సమకూర్చినట్లు హైకోర్టుకు క్రీడా సంఘాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టులోని డివిజన్ బెంచ్ పై విధంగా తీర్పు వెలువరించింది. ఇక హైకోర్టు తీర్పుపై ఏపీ కబడ్డీ సెక్రటరీ శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు ఉత్తరాఖండ్‌లో 38వ జాతీయ క్రీడలు మంగళవారం అంటే.. జనవరి 28వ తేదీన ప్రారంభమైనాయి.




అలాంటి వేళ.. ఈ వ్యవహారంపై ఏపీ హైకోర్టులో విచారణ జరపడం ప్రాధాన్యత సంతరించుకొంది.

### హైకోర్టు తీర్పుపై స్పందించిన జ్యోతి సురేఖ

డెహ్రాడూన్‌లో ఈ క్రీడలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఈ క్రీడలు జరగనున్నాయి. ఉత్తరాఖండ్‌లోని ఎనిమిది జిల్లాల్లోని మొత్తం 11 నగరాల వేదికగా ఈ క్రీడలు జరగనున్నాయి. మొత్తం 17 రోజుల పాటు జరుగుతోన్న ఈ క్రీడల్లో 36 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని క్రీడాకారులు ఈ జాతీయ క్రీడల్లో పాల్గొనున్నారు.

### పంచగ్రామాల ప్రజలకు గుడ్ న్యూస్

35 క్రీడ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. వీటిలో 33 క్రీడలకు పతకాలు ప్రదానం చేయనున్నారు. ఈ ప్రాంభ వేడుకలకు భారత ఒలింపిక్స్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## జగన్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనం.. అసర్ నివేదికపై మంత్రి నారా లోకేష్ స్పందన..

మొదటి పేజి తరువాయి



మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు వైసీపీ పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదిక స్పష్టంగా వెల్లడించిందని తెలిపారు గత ప్రభుత్వపు పాలకులు అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారన్నారు. అక్షరాలు, అంకెలు కూడా గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు ఉన్నారని, స్కూళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు కూడా సరిగా చదవలేని స్థితిలో ఉన్నారని, విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నానని వివరించారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని చెప్పారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారో తెలుసుకుని, మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య అందించే ప్రయత్నాలు చేయడం ప్రారంభించామన్నారు. విద్యార్థులకు క్రీడలతో సహా ఇతర రంగాల్లో కూడా గైడెన్స్ ఇవ్వడం, పాఠశాలలో కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం మొదలైన అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామని లోకేష్ ప్రకటించారు.

## పంచాయితీ ఎన్నికలపై ప్రభుత్వం తర్జన భర్జన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (బుధవారం) సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే గురించి చర్చించారు. ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులను సీఎం అభినందించారు. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. కులగణను సంబంధించిన ముసాయిదా సిద్ధమైనప్పటికీ ఇంకా ఫైనల్ రిపోర్టును డెడికేషన్ కమిషన్ ఇవ్వలేదు. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది.

### ఎమ్మెల్సీ ఎన్నికలకు మోగిన నగారా.. షెడ్యూల్ ఇదే..

ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్






నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

## భారత్‌లో అత్యంత సంపన్న పార్టీగా బీజేపీ..! ప్రతిపక్ష కాంగ్రెస్ ఖాతాలో ఎంత సొత్తు ఉందో తెలుసా..?

మొదటి పేజి తరువాయి

మార్చి 2024 నాటికి ఆ పార్టీ వద్ద రూ.7,113.80 కోట్ల క్యాష్ డిపాజిట్లు ఉండగా.. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ వద్ద రూ.857.15 కోట్లు ఉన్నాయి. ఈ రెండు పార్టీలు ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన డేటాతో ఈ సమాచారం వెలుగులోకి వచ్చింది. 2023-24లో లోక్‌సభ ఎన్నికలు ప్రకటించిన సమయంలో బీజేపీ రూ.1,754.06 కోట్లు ఖర్చు చేసింది. ఈ మొత్తం 2022-23లో ఖర్చు చేసిన రూ.1,092 కోట్ల కంటే 60 శాతం ఎక్కువ. ఇక కాంగ్రెస్ పార్టీ 2023-24లో రూ.619.67 కోట్లు.. 2022-23లో రూ.192.56 కోట్లు ఖర్చు చేసింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ గతేడాది మార్చిలో ప్రకటించిన విషయం తెలిసిందే.

### ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీజేపీకి..

రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్‌కు అందించిన వార్షిక ఆడిట్ డేటా ప్రకారం.. 2023-24లో.. ప్రస్తుతం నిషేధించిన ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీజేపీకి రూ.1,685.69 కోట్లు స్వచ్ఛంద విరాళాలు అందాయి. గత సంవత్సరంలో ఆ పార్టీకి ఆ పార్టీకి రూ.1,294.15 కోట్లు వచ్చాయి. 2022-23 సంవత్సరంలో రూ.648.42 కోట్లు అందగా.. అదే ఏడాది బీజేపీకి రూ.2042.75 కోట్ల ఇతర గ్రాంట్లు కూడా అందాయని ఈసీకి ఇచ్చిన ఆడిట్‌లో బీజేపీ పేర్కొంది. ఈసీకి అందించిన ఆడిట్ నివేదికలో 2023-24లో మొత్తం రూ.1,225.11 కోట్ల విరాళాలు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ఇందులో గ్రాంట్లు, విరాళాలు విరాళాల ద్వారా వచ్చినవి రూ.1,129.67 కోట్లు ఉన్నాయని తెలిపింది. మార్చి 31, 2024తో ముగిసిన సంవత్సరంలో ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చిన రూ.828.36 కోట్లు ఇందులోనే ఉన్నాయని చెప్పింది. గతకొద్ది నెలల కింద సుప్రీంకోర్టు ఎలక్టోరల్






బాండ్లను నిషేధించిన విషయం తెలిసిందే.

### ప్రకటనల కోసం రూ.591కోట్లు ఖర్చు చేసిన బీజేపీ..

నివేదిక ప్రకారం.. ప్రకటనల కోసం కాషాయ పార్టీ రూ.591కోట్లు ఖర్చు చేసింది. ఇందులో అగ్రభాగం ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనల కోసమే రూ.434.84కోట్లు ఖర్చు చేసింది. ప్రింట్ మీడియాలో ప్రకటనల కోసం రూ.115.62 కోట్లు ఉన్నాయి. 2023-24లో అధికార పార్టీ విమానాలు, హెలికాప్టర్ల కోసం రూ.174 కోట్లు ఖర్చు చేసింది. 2022-23లో ఆ పార్టీ రూ. 78.23 కోట్లు ఖర్చు పెట్టింది. ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ 2023-24లో ప్రకటనల కోసం కాంగ్రెస్ రూ. 251.67 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో ఎలక్ట్రానిక్ మీడియా ప్రకటనల కోసం రూ. 207.94 కోట్లు.. ప్రింట్ మీడియాలో ప్రకటనల కోసం రూ.43.73 కోట్లు వెచ్చించింది. అదే సమయంలో విమానాలు, హెలికాప్టర్ల కోసం రూ.62.65 కోట్లు చెల్లించింది. 2023-24లో పార్టీ తన అభ్యర్థులకు ఆర్థిక సహాయంగా రూ.238.55 కోట్లు ఇచ్చింది. మార్చి 31, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ప్రచార ఖర్చుల కోసం రూ.28.03 కోట్లు, సోషల్ మీడియా ఖర్చుల కోసం రూ.79.78 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో భారత్ జోడోయాత్ర-2 కోసం రూ.49.63 కోట్లు ఖర్చు చేసినట్లుగా ఆడిట్ నివేదికలో కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. 2022-23లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు జరిగిన భారత్ జోడోయాత్ర మొదటి విడుదలో రూ.71.84 కోట్లు ఖర్చు తెలిపింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ భారత్ జోడో యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే.

## ఆధ్వర్యంలో నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేముసైతం అనే కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకే కాకుండా నిరుపేదలకు సహాయం అందించాలని ఫుట్ కలెక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది అంతేకాకుండా పుట్టినరోజు వివాహాది శుభకార్యాల యాలలో ఒక్కరోజైనా నిరుపేదలకు దివ్యాంగులకు భోజనం పెట్టమని ఫౌండర్ పిలుపుమేరకు ఈరోజు గుంటూరు జిల్లా వాస్తవ్యులు శ్రీమతి కుండకర్ల నాగ మల్లీశ్వరి గారు వారి కుటుంబ సభ్యుల కొందరు నిరుపేదలకు భోజనం పంపిణీ ఏర్పాటు చేయమని హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం అందజేయడం జరిగింది ఈ భోజనాన్ని ఈరోజు పొదిలి చిన్న బస్టాండ్ లోని ఒక ఏరియాలో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది దిన సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ ఈరోజు మాకు భోజనం అందజేసిన మతి కుండకర్ల నాగ మల్లీశ్వరి గారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఈ వీడియో చూస్తున్న మిగతావారు కూడా నెలకి కొందరికైనా భోజనం పంపిణీ విషయంలో సహకరిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నరసింహారావు, రాధా, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కొంకని వానిపల్లిలో అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):అమరచింత మండలంలోని కొంకనివాని పల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని ఏఐవైఎఫ్ సిపిఐ నాయకులు కుతుబ్ అంజి ఆరోపించారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం మూడు నెలలు దాటిందని అయినప్పటికీ గ్రామాలలో డ్రైనేజీలు సిసి రోడ్ల వ్యవస్థ అత్యంత దయనీయస్థితిలో ఉందని అన్నారు. కొంకణి వానీ పల్లి గ్రామంలో గత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సిసి రోడ్లకు పది లక్షల కేటాయించారని ప్రస్తుత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరో ఐదు లక్షలు కేటాయించారని తెలిపారు. ఈ 15 లక్షలతో గ్రామంలో సిసి రోడ్లు అరకొరగా వేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా ఏర్పడిన కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ లేక కాలనీవాసులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ పాలకులకు చీమకుట్టినట్లయినా లేదని మండిపడ్డారు. కొత్త కాలంలో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీను గోవిందు రాములు సాయిలు మహేష్ కవిత పాల్గొన్నారు

## నల్లబెల్లి మండలంలో జోరు జోరుగా కొనసాగుతున్న నాటు సారా



వరంగల్ (జనం రిపోర్టర్ ):గుడుంబా అమ్మకాలు ఏరులై పారుతున్న నాటుసార అడ్డుగోడల నిలిచేది ఎక్సైజ్ పోలీసు అధికారులేనా వెంటనే వరంగల్ పోలీస్ కమిషనర్ స్పందించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్ ఈరోజు నల్లబెల్లి మండలం హెడ్ కోటర్ లో ఒక పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం హెడ్ క్వార్టర్ లో రోజురోజుకు నాటుసార గుడుంబా ఏరులై పారుతున్న పట్టించుకోని ఎక్సైజ్ పోలీసులు, పోలీసు అధికారులు నల్లబెల్లి మండల హెడ్ క్వార్టర్స్ లో పలు గ్రామాలలో విచ్చలవిడిగా నాటుసార గుడుంబా షాపులు గుడంబా అమ్మకాలు జోరు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ నాటు సారా సేవించడం వల్ల మహిళలపై అత్యాచారాలు దాడులు మైనర్ బాలికలపై అత్యాచారాలు, హత్యలు, దొంగతనాలు, నేరాలు ఎక్కువ పెరిగిపోతున్నాయని కుటుంబ కలహాలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని ఎంతోమంది బానిసలుగా మారి కుటుంబ బాధ్యతలు మరిచిపోయి మరణం మీదికి తెచ్చుకొని చనిపోతున్నారు. ఇలా ఎన్నో మధ్యతరగతి కుటుంబాలు రోడ్డుపై పడుతున్నాయి. నేరుగా బాధితులు వెళ్లి ఎక్సైజ్ అధికారులతో మరియు పోలీసు అధికారులతో చెప్పిన పట్టించుకోని నాదులే లేరుఅని వినికిది. ఏమిటి ఈ ఘోరం ఎక్సైజ్ పోలీస్ అధికారులకు మరియు స్థానిక పోలీస్ అధికారులకు మామూలు ఏమైనా ముడుతున్నాయా కండ్ల ముందు జరుగుతున్న పట్టించుకోని పోలీసు అధికారులు ఎక్సైజ్ పోలీస్ అధికారులు అని వెంటనే వరంగల్ పోలీస్ కమిషనర్ స్పందించి నాటుసార అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్ చేశారు. లేనిచో నల్లబెల్లి పట్టణ ప్రాంతంలో మహిళలతో పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకోలు చేయుటకు వెనకాడ బొమని హెచ్చరించారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా కృషి చేస్తున్న





పెదకాకాని(జనం రిపోర్టర్ ): పెదకాకాని సిఐ నారాయణ స్వామి గారికి అభినందనలు తెలిపిన టిడిపి నేతలు : పెదకాకాని మండల సిఐ టిపి నారాయణ స్వామి గారిని మర్యాద పూర్వకంగా కలిసి టిడిపి నేతలు శాలువా పుష్పగుచ్చంతో అభినందనలు తెలిపారు వేంకటేశ్వర స్వామి క్యాలెండర్ బహుకరించారు. పెదకాకాని మండలం సిఐగా నారాయణ స్వామి గారు భాధ్యతలు చేపట్టిన నాటినుండి గంజాయి డ్రగ్స్ మాఫియాలను అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ గారిచే ప్రశంసలు కూడా అందుకున్నారని ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూ బాధితులకు న్యాయం జరిగేలా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు భవిష్యత్తులో ఉన్నత భాధ్యతలు చేపట్టాలని కోరారు. అభినందనలు తెలిపిన వారిలో టిడిపి రాష్ట్ర నాయకులు కొౖరపాటి సురేష్,మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు బెజ్జం గోపాలకృష్ణ,మండల టిడిపి నాయకులు కోలాటపు మాణిక్యరావు, తెలుగు యువత నాయకులు పంబా నూతన్ పాల్,కోలాటపు బాలు, చందు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య



చొప్పదండి,(జనం రిపోర్టర్ ): గద్దర్ చేసిన కృషికి భారతరత్న ఇవ్వాలని,ప్రజా యుద్ధనౌక,ప్రజా నాయకుడు గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు ఎన్ని సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య అన్నారు. ఈ మేరకు చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....గద్దర్ సామాజిక సమస్యలపై పోరాటం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి రథసారధిగా ఉద్యమాన్ని నడిపించారని,ఆయన పాటలతో ఉద్యమం తారాస్థాయికి చేరిందని అన్నారు.గద్దర్ చేసిన కృషికి భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బండి మాటల్లో తప్పేముంది



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ అవార్డ్ ల విషయంలో మాట్లాడిన మాటలు వాస్తవేమని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గద్దర్ విషయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడిన మాటలు నిజమేనని,నిజాలు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కి మింగుడు పడటం లేదని అందుకే కేంద్ర మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారన్నారు.గద్దర్ మాజీ నక్సలైట్ అన్నది,వేలాది మంది పేద బిడ్డలను అడవి బాట పట్టించి వారి తల్లులకు కడుపు కోత మిగిల్చిన వ్యక్తి గద్దర్ అని వారు ఆవేదన వ్యక్తంచేశారు.అటువంటి వ్యక్తికి పద్మ అవార్డ్ ఎలా ఇస్తారో కాంగ్రెస్ పార్టీ చెప్పాలని, మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నే గద్దర్ నక్సలైట్ గా మారాడని, ఆనాడు అనేక కేసులు పెట్టిన మీ ప్రభుత్వమే ఈనాడు అవార్డ్ ఇవ్వమనడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. అవార్డు ల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పథకాలను పక్కన పెట్టి, ప్రజలను మభ్య పెడుతూ పబ్బం గడుపుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్, మాజీ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, జిల్ల నాయకులు మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, పట్టణ నాయకులూ అనూష్, పవన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ జయంతిని జయప్రదం చేయండి గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించండి



ఆత్మకూరు పట్టణంలో (జనం రిపోర్టర్ ):అతి గృహమునందు సిపిఐ, సిపిఐఎం, బీఆర్ఎస్ కాంగ్రెస్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఎమ్మార్పీఎస్ వాల్మీకి సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం నిర్వహించారు. శాంతి సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహ శెట్టి సిపిఐ మండల కార్యదర్శి రాబర్ట్ సిపిఎం మండల కార్యదర్శి రాజు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవి యాదవ్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాసన్న వాల్మీకి సంఘం నాయకులు మండల రామకృష్ణ సిపిఐ జిల్లా నాయకులు మోష పాల్గొని ప్రసంగించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గద్దర్ కు అవార్డు ఇవ్వరాదని తను అర్హుడు కాదని అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెనక్కి తీసుకోవాలని అలా మాట్లాడినందుకు బండి సంజయ్ మంత్రి పదవి నుండి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని వక్తలు కామ్రేడ్ గద్దర్ సామాన్య కుటుంబంలో పుట్టి పెద్ద చదువులు చదివి ఉద్యోగం వచ్చిన ప్రజల బాగోగులను కాంచించి ఉద్యమ బాట పట్టిప్రజల స్థితిగతులు మారాలని ఈ మార్పు కోసం సమాజంలోని ప్రజలను చైతన్యం చేయాలని రాజ్యంతో పోరాటం చేసి చివరి వరకు సమాజ శ్రేయస్సుగా మిన్నగా భావించి పోరాటంలో ముందున్నారు పోరాటమే కాక కళా సాంస్కృతిక రంగాలలో ప్రజా ప్రజల బాధలను ఆటపాట ద్వారా భారత దేశ ప్రజానీకాన్ని చైతన్యం చేశారని అన్నారు. తెలంగాణ మొదటి ఉద్యమంలో తన పాత్ర ఎంతైనా ఉన్నది మలదశ ఉద్యమంలో అనేక పోరాటాలలో తన పాత్ర ముఖ్యంగా ఉన్నది తెలంగాణ పోరాటంలో తన ఒక గొంతుకై తెలంగాణ సాధన కోసం నిలబడ్డ వ్యక్తి గద్దర్ అలాంటి వ్యక్తికి అవార్డుకు అనర్హుడు అనడం సహించరాని విషయం కాబట్టి గద్దర్ అవార్డు ఇవ్వడానికి అర్హుడని తన అవార్డు ప్రకటించాల్సిందేనని కోరినారు.

## రైతు వేదిక లో అవగాహన సదస్సు



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):చొప్పదండి రైతు వేదిక నందు భారత సుస్థిర వ్యవసాయం సంస్థ (బీసీఐ ).వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ )వారు చొప్పదండి,జులపల్లి మండల ఎరువుల, పురుగు మందుల డీలర్స్ కి నిషేధిత పురుగు మందుల పైన అవగాహన ,సమగ్ర భూ సంరక్షణ, సహజ జీవవసాల సంరక్షణ మరియు పురుగు మందు డీలర్స్ కి అత్యంత విష పురుగు మందులు, రెండు రకాల పురుగు మందులు వాడటం అవగాహన నిర్మావహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ప్రియాదర్శిని,పి యు ఎమ్ నిఖిత, ఎ పి యు ఎమ్ మాధవి,ఎ పి ఉ ఎమ్ రామారావు ,వ్యవసాయధికారి వంశీ కృష్ణ, రమ్య జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రక్షణ - మా ప్రధాన లక్ష్యం..... మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 29.బాలికల, మహిళల రక్షణ, భద్రత మంచిర్యాల జోన్ పోలీస్ ప్రధాన బాధ్యత, లక్ష్యం అని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ పేర్కొన్నారు.బుధవారం కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం యం.శ్రీనివాస్ ఆదేశాలను అనుసరించి మంచిర్యాల ఎగ్గడి భాస్కర్ డి.సి.పి, మంచిర్యాల మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ మహిళా కళాశాలల ప్రిన్సిపాళ్ళ, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ,ప్రైవేట్ బాలికల, మహిళా వసతి గృహాల కు సంబంధించిన బాధ్యులను, వార్డెన్ లను సమావేశపరచడం జరిగినది. ఇట్టి సమావేశములో హాస్టల్ లలో తీసుకోవాల్సిన భద్రతా పరమైన చర్యల గురించి, సి.సి.టి.వి., కెమెరా ల ప్రాముఖ్యత గురించి, సెక్యూరిటీ గార్డ్స్ ఏర్పాటు గురించి వివరంగా చర్చించి





తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగినది. మహిళా కళాశాలల ప్రిన్సిపాళ్లు, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలికల, మహిళల హాస్టల్ వార్డెన్ లకు డీసీపీ సూచనలు ఇస్తూ, హాస్టల్ యాజమాన్యం తమ హాస్టల్ లో తప్పనిసరిగా సి.సి.టి.వి.కెమెరాలు 30 రోజుల నిలివిడి సామర్థ్యం కలిగినవి, రిసెప్షన్, కారిడార్, నలువైపులా పరిసరాలు క్షుణ్ణంగా కనిపించే విధంగా బిగించు కోవాలని, హాస్టల్ పరిసరాలు వెలుతురు కలిగి ఉండాలని, హాస్టల్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పూర్తి సమాచారం కలిగి ఉండాలని తెలియపరచడం జరిగినది. అదే విధంగా బాలికలయొక్క ప్రవర్తన, వారి కదలికలు గమనిస్తూ, వారితో ప్రేమగా మనసువిప్పి మాట్లాడి వారి మానసిక ప్రవర్తనను గమనించి, వారికి ఏవైనా ఇబ్బంధులు ఎదురైనచో తల్లి తండ్రి దృష్టికి తీసుకువెళ్లడం లేదా ఏదైనా ఇబ్బందికరమైన, ప్రమాదకరమైన పరిస్థితి ఉంటే, హాస్టల్స్, వసతి గృహల ప్రాంతం లో ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన, ఇబ్బందులకీ గురిచేస్తున్నారనే సమాచారం ఉన్నా వెంటనే పోలీస్ వారి దృష్టి కి తెచ్చినచో తగు చర్యలు చేపట్టగలమని ఎల్లప్పుడూ పోలీస్ అందుబాటులో ఉంటుంది అని భరోసా ఇవ్వడం జరిగింది. ఇట్టి సమావేశం లో డిసిపి ఎగ్గడి భాస్కర్, డిసిపి, మంచిర్యాల తో పాటు ఆర్. ప్రకాష్, ఎసిపి మంచిర్యాల, యస్.ప్రమోద్ రావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల, శ్రీమతి హైమ, షి టీం ఇంచార్జ్ పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు, మాజీ యం ఎల్ సి యెగ్గె మల్లేశం కురుమ



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):బుదవారము రోజున హైదరాబాద్ ఓల్డ్ యం ఎల్ ఎ క్వార్టర్స్ హైదర్ గూడలో కరీంనగర్ జిల్లా కురుమ సంఘం 2025 వ సంవత్సర క్యాలెండర్ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, యం ఎల్ సి యెగ్గె మల్లేశం కురుమ ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా యెగ్గె మల్లేశం కురుమ మాట్లాడుతూ....గత ప్రభుత్వాలు అధిక జనాభా గల కురుమలను నిర్లక్ష్యం చేశాయన్నారు.ప్రస్తుత ప్రభుత్వము కురుమలను గుర్తించి జనాభా ప్రాతిపధికన నామినేటెడ్ పదవులు, కార్పోరేషన్ చైర్మన్ పదవులు, అర్హత గల సమర్థులైన మా కురుమ సంఘం నాయకులకు ఇవ్వాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నీతి నిజాయితీకి మారు పేరున్నా మా కురుమలకు అన్ని రాజయకీయ పార్టీలు పోటీకి



అవకాశం కల్పించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మన కురుమ సంఘం నాయకులు గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ఐకమత్యముతో పోటీకి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమములో కురుమ సంఘం అడహాక్ కమిటి జిల్లా అధ్యక్షులు కడారి అయిలయ్య కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య కురుమ, జిల్లా సలహాదారులు చెట్కూరి రాములు కురుమ, జిల్లా జాయింట్ సెక్రటరీ ఎగిత రవిందర్ కురుమ, జిల్లా సహాయ కార్యదర్శి జూలపెల్లి రఘునందన్ కురుమ, జిల్లా కార్యవర్గ సభ్యులు పోలె గట్టయ్య కురుమ తదితర నాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు పెంచాలి

### తెలంగాణ ప్రగతి శీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (టి యు సి ఐ)



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రగతి శీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘంటి యు సి ఐ)జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానుద్దేశించితెలంగాణ ప్రగతి శీల భవన మరియుఇతర నిర్మాణ కార్మిక సంఘం టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 20 న జిల్లా కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మికుల జిల్లా 3 వ సభలకు నిర్మాణ రంగా కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. జిల్లా లో ప్రధానంగా కార్మికుల సమస్యలపై ముందు పోరాడే సంఘము మన తెలంగాణ ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం అని గుర్తు చేశారు. 2009 నుండి ఇప్పటి వరకు మన సంఘము ఆధ్వర్యంలో వేలాది మంది కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అందిచడం లో మనం ముందున్నామని తెలిపారు. భవిష్యత్ లో కూడా కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామని ఇలాంటి కార్మిక సంఘం వెంబడి కార్మికులు ఉండాలని పిలుపునిచ్చారు.తదనంతరం కరపత్రం విడుదల చేశారుఈ కార్యక్రమం లోజిల్లా నాయకులు గణేష్ తెలంగాణ ప్రగతి శీల భవన మరియి ఇతర నిర్మాణ కార్మిక సంఘం(టి యు సి ఐ) జిల్లానాయకులు వాకిటి రంగన్న,కడుకుంట్ల బుచ్చన్న, మన్నెం, శ్రీను, అశోక్,మామిడి మాడా రాజు, కడుకుంట్ల మన్నెం,మస్తీపూర్ మన్నెం తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు సాధించిన రుక్మాపూర్ సైనిక్ విద్యార్థులు




కరీంనగర్, (జనం రిపోర్టర్ ): కరీంనగర్ లోని సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో జరిగిన టెన్నికోట్ రాష్ట్ర స్థాయి పోటీలలో రానించి,జనవరి 29వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు చెన్నై లో



జరిగే నేషనల్ లెవెల్ టెన్నీకోట్ జూనియర్ ఛాంపియన్ షిప్ కు చొప్పదండి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన 12వ గ్రేడ్ విద్యార్థి మాస్టర్ కె.బలరాం ఎంపికయ్యాడు.అదేవిధంగా జనవరి చివరి వారంలో జరిగిన రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటిగ్ లో రోడ్ రేసింగ్ విభాగంలో రజత పతకం, రింక్ స్కేటింగ్ విభాగంలో కాంశ్య పతకం గెలుచుకొన్నాడు.చొప్పదండి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన 12వ గ్రేడ్ విద్యార్థి ఆర్ . అక్షయ్ తన సత్తా చట్టాడు. ఈ విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, శ్రీనివాస్ ఎస్పీపీ , ప్రమోద్ రాజు జేవీపీ , ఇనాక్ బాలసుందర్రావు పీడీ , విక్రమ్ పీఈటి మరియు సిబ్బంది అభినందించారు.

## బైక్ పై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

## గుంటూరు సౌత్ డిఎస్పి భానోదయ





గుంటూరు(జనం రిపోర్టర్ ): గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం పత్తిపాడు మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం పత్తిపాడు మండల కేంద్రంలోని రామవాగు దగ్గర నుంచి స్థానిక తాసిల్దార్ కార్యాలయం వరకు రోడ్డు ప్రమాదాల పై అవగాహన కార్యక్రమంలో భాగంగా గుంటూరు సౌత్ డిఎస్పి భానోదయ హెల్మెట్స్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుంటూరు సౌత్ డిఎస్పి భానోదయ ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని వారు ధరించే హెల్మెట్ వారి ఒక్కరి కోసమే కాదని వారి కుటుంబం కూడా ఆధారపడి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పత్తిపాడు సీ.ఐ.నిజాంపట్నం శ్రీనివాసరావు, పత్తిపాడు ఎస్సై కే.నాగేంద్ర పత్తిపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ.....

## -మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 29. పెద్దపల్లి జిల్లా మండలం చిన్న రాత్ పల్లికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, బుధవారం టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే



కోరుకంటి చందర్ పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు..పార్టీ తరఫున జర్నలిస్టు బందెల రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు.అయిన వెంట బీ ఆర్ ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, వడ్లకొండ మహేందర్, టీ యు డబ్లూ జే జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్, ఐజేవి జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాష్, టీ న్యూస్ జిల్లా ప్రతినిధి కాల్వ రమేష్ లు ఉన్నారు.

## అంతర్గాం మండల పరిషత్ ఎంపిడిఓ అలీం గుండెపోటుతో మృతి....

## పార్థివా దేహాన్ని సందర్శించి పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...




రామగుండం (జనం రిపోర్టర్ ) రామగుండం: జనవరి 29. అంతర్గాం మండల పరిషత్ ఆఫీసులో ఎం పి డి ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అలీం గుండెపోటుతో మరణించగా, పార్థివా దేహాన్ని సందర్శించి పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఎమ్మెల్యే వెంట ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



రేపల్లె (జనం రిపోర్టర్ ):సాంఘికసంక్షేమ హాస్టల్స్ 10 తరగతి విద్యార్థులకు పుట్టగుంట. ఆదినారాయణ కుటుంబ సభ్యులు సహకారంతో ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ గా 10వతరగతి స్టడీ మెటీ దూరియల్ ఉచితంగా పంపిణీచేశారు. రేపల్లె పట్టణంలో ఎస్సీ,ఎస్టీ,బిసి సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో మరియు ఎన్ ఎస్ ఎం హాస్టల్లో 10వ తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు యూటీఎఫ్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు కే. సాయిప్రసాద్ మాట్లాడుతూలి హాస్టల్స్ ఉండే పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని,10 తరగతి పరీక్షలో మీ అందరు బాగచదివి మంచిఫలితాలు సాధించాలని అప్పుడే మంచి భవిష్యత్ ఉంటుంది అని అన్నారు.అభ్యుదయ భావాలు కలిగిన పుట్టగుంట.ఆదినారాయణ కుటుంబసభ్యుల సహకారంతో గత 15 సంవత్సరాలుగా రేపల్లె పట్టణంలో సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని,దీని ద్వారా మంచిఫలితాలు సాధించవచ్చని అన్నారు. రాష్టంలో విద్యారంగం బాగుండాలని ఉపాధ్యాయులు,విద్యార్థులుగా విద్య వ్యవస్థ బాగుడలని యుటిఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆనేక పోరాటాలు నిర్వహిస్తుంది.హస్టలో చదువుకొనే విద్యార్థులు మంచి ఫలితాలు 10వ తరగతిలో సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు,దేశ భవిష్యత్తు విద్యార్థులు చేతిలో ఉందని అలాంటి విద్య వ్యవస్థ బాగుండాలని యుటిఎఫ్ ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్స్ వార్డెన్స్.ప్రసాద్,పి.పద్మావతి,నాగరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్,ఎస్ఎఫ్ఐ,యూటీఎఫ్ నేతలు ఏం.సూర్యప్రకాష్,కెవి.లక్ష్మణరావు, యుటిఎఫ్ నేతలు కే.విజయకుమార్, ఎం.శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు...

## టిడిపిలో చేరిన వైసిపి కార్పొరేటర్.

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పెమ్మసాని



గుంటూరు నగరంలో(జనం రిపోర్టర్ ): వైసీపీకి వరుస షాకులు తగులుతున్నాయి. టిడిపి ప్రభుత్వం చేపడుతూన్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై జగన్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు తెలుగుదేశంలోకి క్యూ కడుతున్నారు. 57వ డివిజన్ కు చెందిన మహిళా కార్పొరేటర్ పఠాన్ రిహానా గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారి పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పి పెమ్మసాని గారు టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నశీర్ అహ్మద్, టిడిపి నాయకులు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం విలేకరులతో కార్పొరేటర్ మాట్లాడుతూ 'గుంటూరులో గతంలో జరగని అభివృద్ధిని నేడు చూస్తున్నాం. పెమ్మసాని గారు మంజూరు చేయించిన 3 వంతెనలే ఇందుకు తార్కాణం. అందుకే వైసీపీని వీడుతున్నాను.అని 57 వ డివిజన్ కార్పొరేటర్ పఠాన్ రిహానా అన్నారు. కాగా 40వ డివిజన్ కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, 31వ డివిజన్ కార్పొరేటర్ అంగుదుల సంతోష్, 27వ కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి, 26 వ కార్పొరేటర్ శ్యామల వెంకటరమణాదేవి కొద్ది రోజుల క్రితమే టిడిపి కండువా కప్పుకున్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం




రేపల్లె (జనం రిపోర్టర్ ):స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్, ఆధ్వర్యంలో వాలంటీర్లు స్వచ్ఛ భారత్ పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సీ రవిచంద్రకుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రా ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమ్ దాసు గారు మరియు కళాశాల వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ ఎమ్ బుజ్జి బాబు , ఎన్ సీ సీ ఆఫీసర్ కే బాల గురవయ్య, కెమిస్ట్రీ విభాగ అధిపతి బి.కోటేశ్వరరావు , తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు...

## తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం క్యాలెండర్,

## డైరీను ఆవిష్కరించిన డిజిపి ద్వారకా తిరుమలరావు



పెదకాకాని (జనం రిపోర్టర్ ):తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ను బుధవారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపి ద్వారకా తిరుమలరావు ఆవిష్కరించారు. అనంతరం తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం క్యాలెండర్ డైరీ ను ఆవిష్కరించటం సంతోషంగా ఉందంటూ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన సందర్భంగా డిజిపి ద్వారకా తిరుమలరావు కు తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం తరపున వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు కోయ రామారావు, కె.వి నారాయణ, బోడపాటి సుబ్బారావు, బింగి సత్యం, శివశంకర్, సాంబశివరావు పాల్గొన్నారు.

## గద్దర్ పై కపట ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



వరంగల్ (జనం రిపోర్టర్ ):ఈ రోజు నర్సంపేట పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండి వైఖరితో, అసమర్థ పాలనతో నిన్న కేంద్ర హెూం సహాయక శాఖ మంత్రివర్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు బండి సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చెయ్యగ దాని నిరసిస్తూ వారి మొండి వైఖరిని ఎండగడుతూ ఈరోజు నిరసన వ్యక్తం చేసి అలాగే కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాల హామీలతో గద్దెనెక్కి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ కృషి చేస్తే దానికి కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ఎంపిక చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతున్నారు



అన్ని తెలియచేశారు, పుట్టినప్పటి నుండి చచ్చే వరకు ఓటు వేయని వ్యక్తి అలాగే ప్రజాస్వామ్యంతో నడిచే దేశంలో ఉంటూ ప్రజాస్వామ్యాన్ని నమ్మని వ్యక్తి గద్దర్ కు పద్మశ్రీ ఇవ్వబోమని తెలియజేసిన బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేయడం సిగ్గుచేటు అని అలాగే గద్దర్ మీద వున్న 35 కేసులు కాంగ్రెస్ పార్టీ పెట్టినవే అని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనమని తెలియజేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని యెడల ప్రజల తరఫున నిలబడుతూ రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని నిరసన కార్యక్రమాలను ఉద్రిక్తం చేస్తామని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు రవీందర్ సింగ్ (చిన్న), నర్సంపేట నియోజకవర్గం యువ మోర్చా నాయకులు జూలూరి మనీష్ గౌడ్ నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదుర రాజేందర్ ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, దుంక దువ్వ రంజిత్, బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత, జిల్లా యువ మోర్చా నాయకులు, నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు, సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న నార్పల ఫోటోగ్రాఫర్స్



నార్పల,(జనం రిపోర్టర్ ):అనంతపురం లలిత కళ పరిషత్ నందు డాగురె ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుని ఎన్నిక కొరకు జరుగుతున్న ఎన్నికలలో నార్పల మండల ఫోటో మరియు వీడియో అనుబంధ సంస్థల సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో మరియు వీడియో అనుబంధ సంస్థల యొక్క పరిస్థితి దయనీయ ఉన్నదని విచార వ్యక్తం చేశారు. వృత్తి పరమైన సమస్యలపై పోరాడేందుకే మంచి అధ్యక్షున్ని ఎన్నుకోవాలని దృఢ సంకల్పంతో ఓటు వేశామన్నారు. దశాబ్దాలుగా ఫోటోవృత్తి పై ఆధారపడి జీవనం సాగించే వారు డిజిటలైజేషన్ కావడం వల్ల దుర్భర పరిస్థితి నీ ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రభుత్వం ఫోటో మరియు అనుబంధ సంస్థల వారికి సబ్సిడీ రుణాలు అందించి టాక్స్ ని తగ్గించి ఆదుకోవాలి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ సూర్యనారాయణ ,రామిరెడ్డి ,బాబయ్య మరియు రామకృష్ణ, విజయ్, భాస్కర్, గణేష్, మహేష్ శివారెడ్డి ,ఆది, లోకేష్, సాయి, రాజు, రాజశేఖర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో అంతర్గాం మండల

## ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్ కన్నుమూత...



రామగుండం:(జనం రిపోర్టర్ ): జనవరి 29. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ప్రజా పరిషత్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ అబ్దుల్ అలీమ్ గత రెండు మూడు రోజుల నుండి గుండె నొప్పితో బాధ పడుతుండడంతో బుధవారం ఉదయం అతని ఇంటి నుండి హైదరాబాదు హాస్పటల్ తరలిస్తుండగా, ప్రజ్ఞాపూర్ మార్గమధ్యలో మరణించడంతో అతనిని పెద్ద పెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి పెద్ద పెల్లి జిల్లా కలెక్టర్,కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది. అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారులు,సిబ్బంది, పలువురు



ప్రముఖులు అతని కుటుంబాన్ని ఆసుపత్రి వద్ద కలిసి, పరామర్శించి అతనికి సంతాపం తెలియజేయడం జరిగింది. అనంతరం తన స్వ గ్రామం కాగజ్ నగర్ గ్రామానికి అతని మృతదేహాన్ని తరలించడం జరిగిందని అంతర్గం మండల ప్రజా పరిషత్ సూపర్డెంట్ కర్ణాకర్ తెలిపారు.

# జగన్ జల్సాలతో..... రాష్ట్రం అప్పుల పాలు



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాల దివాలా తీసింది అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ జల్సాలతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చేనాటికి జగన్మోహన్ రెడ్డి వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి 1,40,000 కోట్ల రూపాయలు ప్రజలకు చెల్లించకుండా బకాయి పెట్టారని చెప్పారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బిల్లుల కాంట్రాక్టర్లుకు చెల్లించాల్సిన బిల్లులు, ఉపాధి హామీ పథకం చెల్లింపులు ఇతర బిల్లులు కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా రూ.1,40,000 కోట్ల రూపాయల పెండింగ్ పెట్టారని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో జగన్ చేసిన అప్పులు తీర్చుకుంటూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ పాలన సాగిస్తున్నారని తెలిపారు. అవినీతి, అక్రమాలతో, అడ్డగోలుగా పాలించిన జగన్ రాష్ట్రాన్ని నిలువునా దోపిడీ చేశాడని ఆరోపించారు. విద్యార్థులను అడ్డుపెట్టుకొని ధర్నాలు చేస్తామంటూ ప్రకటనలో ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాల పాలనా కాలంలో జగన్ జల్సాలకి రూ 19,878 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని చెప్పారు. జగన్ తన కుటుంబ ఖర్చులకు రూ.8 లక్షల కోట్లు లూటీ చేశారని చెప్పారు. నవ్యాంధ్ర రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయాలను కూడా తాకట్టు పెట్టిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. గత ఐదేళ్ల లో జగన్ రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని మండిపడ్డారు. జగన్ రెడ్డి చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా కూటమి ప్రభుత్వం జగన్ రెడ్డి పెట్టిన బకాయిలు చెల్లిస్తుందని చెప్పారు. మద్యం మాఫియా, అసైన్డ్ భూముల కుంభకోణం, టిడిఆర్ బాండ్లు కుంభకోణం, విశాఖ భూముల దోపిడి, ఇసుక ఎర్రచందనం ఇతర కనిజాలను దోచేచారని ఆరోపించారు. జగన్ మాయమటలు నమ్మే పరిస్థితులలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన పద్ధతి మార్చుకోకపోతే ప్రజలిచ్చిన 11 సీట్లు కూడా భవిష్యత్తులో రావని హెచ్చరించారు. కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ పంతాన్ని మురళీధరరావు, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మామిళ్ళపల్లి ఆరేమండ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో ఆరేమండ, మామిళ్ళపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. రెండు గ్రామాలలో మినుము, పెసర, మొక్కజొన్న పంటల సందర్శించడం జరిగింది.మినుము, పెసర పంటలలో పల్లాకు తెగులు అధికారులు గుర్తించారు.పల్లాకు తెగులు తట్టుకోలేని రకాలలో మాత్రమే పల్లాకు తెగులు కనిపిస్తూ ఉందని దీని నివారణకు ఎల్బీజీ 904 ఎల్పిజి 932 మినుము రకాలలో పల్లాకు తెగులు ఉనికి లేదు. పల్లాకు తెగులు తెల్ల దోమ ద్వారా ఒక మొక్క నుండి మరొక మొక్కకు వ్యాపిస్తుందనీ తెలిపారు.ఈ వ్యాప్తి నివారణకు తెల్ల దోమలు నివారించాలనీ అందుకు దయామిత్రాగ్జం 25% డబ్ల్యు జి (అక్టారా) అనే పురుగుమందును 100 గ్రాములు ఒక ఎకరాన్ని చొప్పున 200 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వెంకటలక్ష్మి మొక్కజొన్న పంటలో చీడ పీడలు , సస్యరక్షణ గురించి తెలియజేశారు.మొక్క జొన్న లో కాండం తొలుచు పురుగు, కత్తెర పురుగు ఉనికిని గమనించారు. వీటి నివారణకు నో వాల్వ్ యురాన్ 10% ఈసీ అనే పురుగుమందును 100 ఎంఎల్ లేదా ఇమా మెట్టిన్ బెంజోయేట్ 5% ఎస్జీ అనే మందు 100 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి అన్నారు రైతులకు సస్యరక్షణ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లాం మృత్తిక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ శైలజ రాణి భూమి ఆరోగ్యం కాపాడుకోవాలంటే ఎరువులు అధిక మోతాదులు వాడరాదని తెలియజేశారు. స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వి రామకోటేశ్వరి కౌలుదారులకు రుణ సదుపాయం కల్పించే క్రమంలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమం పై అవగాహన కల్పించారు.మామిళ్ళపల్లి స్టేట్ బ్యాంక్ మేనేజర్ జి. అనిల్ కుమార్ కౌలుదారులకు భూమి యజమాని పంట రుణం తీసుకోకుండా ఉన్న పక్షంలో రుణాలు ఇవ్వడానికి అభ్యంతరం లేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య, రైతు సేవ కేంద్రం సిబ్బంది భానురేఖ, రైతులు పాల్గొన్నారు.

# కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న సింగరేణి విజిలెన్స్...

## ఐ.కృష్ణ ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 29.బుధవారం గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టీయు ముఖ్యుల సమావేశం గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ.. సింగరేణిలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ అనుసరిస్తున్న విధానాలు కార్మికులకు శాపంగా మారుతు న్యాయనీ విజిలెన్స్ కు వెళ్లిన కేసులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోక సంవత్సరాల తరబడి కార్మికులు మానసిక శోభ అనుభవిస్తున్నారనీ అన్నారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్ పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారి తనంగా లేకపోవడం ఆక్షేపించాల్సిన విషయం. కార్మికుల వారసులు ఎలాంటి తప్పు చేయకపోయినప్పటికీ రికార్డులలో జరిగిన పొరపాట్లను ఆసరా చేసుకుని వారిని అనేక రకాలుగా వేధిస్తున్నారనీ అన్నారు. కార్మికులు విజిలెన్స్ కు పోయిన చేసుల విషయమై ఎవరిని సంప్రదించాలో దిక్కుతోచని పరిస్థితి జనరల్ మేనేజర్స్ ని అడిగిన, పర్సనల్ డిపార్ట్మెంట్స్ అడిగిన మాకు సంబంధం లేదు విజిలెన్స్ వాళ్ళకే అన్నీ తెలుసు వారిని కలవండని దొంగ తిరుగుడు జవాబిస్తున్న పరిస్థితి కార్మికులు కార్మిక సంఘాలు విజిలెన్స్ అధికారులను కలవడానికి ప్రయత్నించిన, వారి నుండి సమాచారం సేకరించడానికి ప్రయత్నించిన వారు స్పందించకపోగా నిర్లక్ష్యమైన సమాధానమిస్తున్నారనీ, విజిలెన్స్ అనేటువంటిది ఒక మాఫియా లాగా పనిచేస్తుందనీ, దీనిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీంట్లో పనిచేసే ఉన్నతాధికారులంతా వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేసే వారే ఇది స్వతంత్ర సంస్థ కాదు దీని జనరల్ మేనేజర్ దీని బాధ్యతలు చూస్తున్నప్పటికీ, విజిలెన్స్ కి వెళ్లిన కేసులను వాటి పురోగతిని కార్మిక కుటుంబాలకు, యూనియన్ కు తెరపాల్సిన బాధ్యత ఉందనీ ఇదే విధానం విజిలెన్స్ కొనసాగించినట్టయితే, కార్మికులు తీసుకునే నిర్ణయాలకు సింగరేణి యజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కార్మికుల పిల్లల ఓపికకు పరీక్ష పెట్టకుండా కేసుల పురోగతిని తెలిపే బాధ్యతను ఒక సెల్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు కేసు ల పురోగతిపై బాధితులకు వివరించడానికి, వారికి మనోధైర్యం కల్పించడానికి సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకోవాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టీయు యజమాన్యాన్ని డిమాండ్ చేస్తుంది. విజిలెన్స్ డిపార్ట్మెంట్ పై కార్మికుల పిల్లలు చేస్తున్న నిరసనలను మేము పూర్తిగా బలపరుస్తున్నాము రాష్ట్రంలో ఉన్న కార్మికులు, కార్మిక సంఘాలు విజిలెన్స్ పై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాము అని అన్నారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు నాయకులు ఈ నరేష్, ఐ రాజేశం, ఎం. కొమరయ్య, కొండ్ర. మొగిలి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకమైన సేవకు ప్రతిఫలం... ఆనంద కిరీటం



పెదకాకాని(జనం రిపోర్టర్ ):దేవుని దయలో ప్రతి ఒక్కరు వర్ధిల్లాలిమహోత్సవాల దీవెనలు... ప్రతి ఇంటికి చేరాలి.మహోత్సవం... ఘన విజయోత్సవం.బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్.క్రైస్తవ ఆధ్యాత్మిక సంఘ అభివృద్ధికి, మానవాళి సంక్షేమానికి చేస్తున్న నమ్మకమైన సేవకు ప్రతిఫలంగా దేవుడు తన దయాకిరీటం, ఆనంద కిరీటం ప్రతి ఒక్కరికి అందజేస్తారని బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ అన్నారు.ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో వేయబడిన పందిరిలో ఫాదర్ ఎం దేవదాసు అయ్యకు దేవుడు బయలపరిచిన 87వ బైబిల్ మిషన్ మహోత్సవాలు బుధవారం ముగిసాయి.ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభమైన మహోత్సవాలు నాలుగు రోజులపాటు దేవునికి మహిమకరంగా, ప్రజలందరికీ దీవెనకరముగా కొనసాగాయని రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ తెలిపారు.ప్రతి ఒక్కరూ దేవుని దయలో వర్ధిల్లాలని, దేవుని కృపకు పాత్రులు కాగలరన్నారు. దైవ ప్రార్థన, దేవుని దీవెనలు, పరిశుద్ధుల ఆశీర్వాదాలతో ఈ సంవత్సరం మహోత్సవాలు ఘన విజయోత్సవ సభగా ముగిసింది అన్నారు.నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుండే....దైవజనులు ఫాదర్ ఎం దేవదాస్ అయ్య ఆత్మీయ బిడ్డలమైన మనము క్రైస్తవ రాజ్యసవార్తలో నడుం బిగించాలన్నారు. తన వ్యక్తిగత జీవితంలో కూడా దేవదాస్ అయ్య మాట ప్రోత్సాహం ఇచ్చిందని.. నేటి కార్యక్రమాలకు పదును పెట్టిందని సాక్ష్యం



ఇచ్చారు.మహోత్సవ దీవెనలు ప్రతి ఇంటికి చేరాలి...క్రైస్తవ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న బైబిల్ మిషన్ మహోత్సవముల దీవెనలు ప్రతి ఇంటికి చేరాలని ఆకాంక్షించారు. తద్వారా తమ తమ కుటుంబాలు సుఖశాంతులతో వర్ధిల్లుతారని ఆయన ఆశీర్వదించారు.లక్షల సంఖ్యలో హాజరైన భక్తులు ఉత్సాహం, ఆనందాలతోతమ గృహాలకు క్షేమంగా ఆశీర్వాదాలతో తిరిగి వెళ్లాలని కోరారు.వచ్చే మహోత్సవాల తేదీలలో మార్పు...దేవుని విశ్వాస సమాజం ఆకాంక్ష మేరకు బైబిల్ మిషన్ అధికారుల సమ్మతి తో 2026 బైబిల్ మిషన్ మహోత్సవాలు నిర్వహణ తేదీలు స్వల్ప మార్పులు ఉన్నట్లు రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ వెల్లడించారు.ఆది, సోమవారం దృష్టిలో పెట్టుకొని జనవరి 25 నుండి 28వ తేదీ మధ్యాహ్నం వరకు సభ జరుగుతుందని నిర్ణయించారు. విజయోత్సవముతో, ఆశీర్వాదకరంగా సభ జరగాలంటే ఇప్పటినుంచి ప్రతి ఒక్కరూ ప్రార్థన ధూపం తో పాటు, ఆధ్యాత్మికంగా సిద్ధపడాలని సూచించారు.ప్రేమ జ్వాలను ఆపలేవుమానవుల నుండి, మరి ఇతర శక్తుల నుండి వచ్చిన క్రైస్తవ బిడ్డల మధ్య ఉన్న ప్రేమ జ్వాలను ఆర్ప లేదని అన్నారు.మహోత్సవ నిర్వహణకు కొన్ని ఆటంకాలు



వచ్చినప్పటికీ దేవుడే మార్గం సరాళం చేశాడని తెలిపారు.అనంతరం మహోత్సవాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంగళగిరి శాసనసభ్యులు మంత్రివర్యులు నారా లోకేష్, పొన్నూరు శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర కుమార్, జిల్లా యంత్రాంగానికి, వివిధ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బైబిల్ మిషన్ మహోత్సవాల నివేదికను అందజేశారు.తొలుత పశ్చిమగోదావరి జిల్లా సంగీత బృందం ప్రత్యేక గీతాలను ఆలపించారు. బైబిల్ మిషన్ జాయింట్ సెక్రెటరీ రెవరెండ్ ఎం. రవి, రెవరెండ్ డి. ఉజ్జీవం, రెవరెండ్. ఏ తిమోతి రాజు, పాస్టర్ ఆర్. షాలేము రాజు దైవ సందేశాలు అందించారు.బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ రేవరెండ్ పి. జాన్ దేవదాసు మహోత్సవాల ఆఖరి ప్రార్థన, మహోత్సవాల కన్వీనర్రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ ఆశీర్వాదంతో విజయోత్సవ శబ్దంతో మహోత్సవాలు ముగిశాయి.కార్యక్రమంలో బైబిల్ మిషన్ అధికారులు సెక్రటరీ రేవరెండ్ కె. ప్రశాంత్ కుమార్ , జాయింట్ సెక్రటరీలు రేవరెండ్ డి. సుధాకర్ ,రేవరెండ్ జె. ఆగమన రావు , రేవరెండ్ ఎం. రవి మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు, యాజకులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు

# నిర్లక్ష్యం గా, అజాగ్రత్త గా వాహనాలు నడపడం వల్లనే అధిక రోడ్డు ప్రమాదాలు...

### రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి...

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్...




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 29. రోడ్ భద్రత మా సోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో.. పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ఐటిఐ కళాశాల ఆవరణలో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఐటిఐ కళాశాల, బస్ స్టాండ్, కమాన్ చౌరస్తా నుండి, కలెక్టరేట్ అక్కడ నుండి ఆర్ టి ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు



నడుపుతూ, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల, సైనేజ్ ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి



ప్రయాణికులను ఎక్కించుకొని, ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ,ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఐ కోరారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో, దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని, తద్వారా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా మన్ననలు పొందాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామజిక బాధ్యత గా క్షతగాత్రులను దగ్గర లో ఉన్న ఆస్పత్రికి తరలిస్తే, వారిని బతికించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, జిల్లా రవాణా అధికారి రంగా రావు,ఎంవి ఐ మధు, సిబ్బంది, ఆటో డ్రైవర్స్, యూనియన్ నాయకులు బొంకూరి నర్సయ్య, తహేర్, అజ్గర్, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి చెట్ల తో నిండిపోయిన ఎస్సారెస్పీ కాలువ





వరంగల్ (జనం రిపోర్టర్ ):అర్వన పెల్లి నుండి రంగాపురం మీదుగా నందిగామ ఉండబడిన ఎస్ ఆర్ ఎస్ పి కాలువ పూర్తిగా చెత్త చెదారం చెట్లతో నిండిపోయి ఉంది. ఈ కాలువ పూడికతో ఉండడం ద్వారా నందిగామ రేలకుంట రైతులకు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. రైతులకు పంట మిర్చి,మొక్కజొన్న పంటలు చేతికొచ్చే సమయంలో సరిగా నీరు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడింది. దీనిపై అధికారులు దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాల్సిందిగా కోరుచున్నారు. దీనిపై కలెక్టర్ గారు ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ గ్రాండ్ పై నిధులు విడుదల చేసి పూడిక తీయాలని రైతులు కోరుచున్నారు. అలా చేయని పక్షంలో రైతులు ధర్నా, రాస్తారోకో చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

# ప్రజలు అందుకున్న సేవలు క్యూ ఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలి




వరంగల్ (జనం రిపోర్టర్ ):ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడానికి, పోలీస్ స్టేషన్ల ద్వారా సేవలు అందుకున్న ప్రజలు, ఆ సేవలకు సంబంధించిటువంటి ఫీడ్బ్యాక్ ను ఇప్పుడు మరింత సులభంగా క్యూఆర్ కోడ్ ద్వారా అందించవచ్చు.ఈ ఫీడ్బ్యాక్ పారదర్శకంగా ఉండటం వలన, ప్రజలకు పోలీస్ డిపార్ట్మెంట్ మరింత సమర్థవంతంగా సేవలందించడానికి ఉపయోగపడుతుంది.

# పాడి రైతుల పశువులకు టీకాలు దూడలకు నత్తల నివారణ మందులు





నార్పల,(జనం రిపోర్టర్ ):పశు ఆరోగ్య శిబిరాలు రోజువారి కార్యక్రమంలో భాగంగా నేడు రెండు టీంలు గూగుడు మరియు గొల్లపల్లి నందు క్యాంపులు పూర్తి చేయడం జరిగినది. గుగూడూ గ్రామ సర్పంచ్ రమణ కుమారి , ఎంపీటీసీ .రాజా రెడ్డి మరియు టీడీపీ నాయకులు %ూ.ా% ఓబులేసు రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ క్యాంపులో భాగంగా గొర్రెల మరియు మేకల ఉన్న రైతులు నట్టల నివారణ మందులను మశూచి టీకాలు, పాడి రైతుల పశువులకు మరియు దూడలకు నట్టల నివారణ మందులు, చూలు నిలవని పశువులను పరీక్ష చేసి మందులు , అలాగే ఇతర బాగాలేని పశువులకు వైద్య పరీక్షలు కూడా నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.కార్యక్రమం లో అందరూ పశుసంవర్ధక సహాయకులు టీం 1గుగుడు నందు సంధ్య, రమణి,ప్రణతి,మహాలక్ష్మి,అరుణ్ జ్యోతి టీం 2 గొల్లపల్లి నందు రామంజినమ్మ ,అంకిత ప్రవల్లిక, ఓంకుమర్,గంగాధర్ మరియు గోపాలామిత్ర రాజా రెడ్డి, రాము నాయుడు, కాటమయ్యా , నారసప్ప , వెంకటేష్ లు పాల్గొన్నారు . ఈ కార్యక్రమం 31 తారీకు వరకు సంబంధిత షెడ్యూల్ గ్రామాలలో నిర్వహించబడును అని మరియు రేపు 30 వ తేదీ రంగాపురం, మరియు గంగనపల్లి 31 వ తేదీ నార్పల మరియు తుంపెర గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు జరుగునని డాక్టర్ కె గోవిందరాజు నార్పల పశువైద్యధికారి తెలిపారు. రైతు సోదరులు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.



# ఇస్రో వందో ప్రయోగం విజయం చారిత్రాత్మకం జీఎస్ఎల్వీ - యఫ్ 15 రాకెట్ విజయం ప్రతీ భారతీయుడికి గర్వకారణం

### ఇస్రో చైర్మన్ వీ నారాయణాన్ కు, శాస్త్ర వేత్తలకు అభినందనలు తెలిపిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు"(జనం రిపోర్టర్ ): భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన వందో ప్రయోగం సంపూర్ణంగా విజయవంతమవ్వటం ప్రతీ భారతీయుడికి గర్వకారణమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఉదయం శ్రీహరికోటలోని షార్ నుంచి ప్రయోగించిన జీ యస్ ఎల్ వీ - ఎఫ్ 15 రాకెట్ విజయవంతం అవ్వటంతో జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి నేతృత్వంలో అయన స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానంతో ఇస్రో శాస్త్రవేత్తలు చేసిన జీ యస్ ఎల్ వీ ఉపగ్రహం చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఎన్ వీ యస్ - 02 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ నిర్దేశిత కక్షలోకి విజయవంతంగా చేర్చిన ఉద్వేగ క్షణాలను ఎవరూ మరచిపోలేరన్నారు. పదేళ్ల పాటు సేవలందించే ఈ ఉపగ్రహం ద్వారా భౌగోళిక , వైమానిక , సముద్ర నావిగేషన్ సేవలు , వ్యవసాయ రంగంలో సాంకేతిక సేవలు అందనున్నాయన్నారు. భారత భూభాగానికి 1500 కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాలకు కూడా సేవలందించేలా శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహాన్ని నిర్మితం చేయటం ద్వారా సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని అయన తెలిపారు. ఇస్రో చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత చేపట్టిన మెదటి ప్రయోగాన్ని అన్నీ తానై పర్యవేక్షించి విజయవంతం చేసిన వీ నారాయణన్ కు , శాస్త్రవేత్తలకు పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వేడుకల్లో ముత్తినేని రాజేష్ , దామచర్ల శ్రీనివాసరావు, వడ్రాణం హరిబాబు , బండారు ప్రసాద్ , జాగర్లమూడి శ్రీనివాస్, రాజా ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధాల పనితీరుపై పోలీసులు తమ జ్ఞానాన్ని పెంచుకోవాలి- కడప జిల్లా ఎస్పీ ఈ.జి.అశోక్ కుమార్,ఐపీఎస్:



నార్పల,(జనం రిపోర్టర్ ):కడప జిల్లా ఎస్పీ ఈ.జి.అశోక్ కుమార్,ఐపీఎస్.పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ విధుల్లో ఉపయోగించే ఆయుధాల పనితీరుపై వారి జ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో,కడప నగర శివార్లలోని ఫైరింగ్ రేంజ్‌లో ఎ.ఆర్.పోలీసు సిబ్బందికి సమీకరణలో భాగంగా కాల్పుల సాధన నిర్వహించారు.ఈ సందర్భంగా,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈరోజు కాల్పుల సాధనలో పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ ఏకే-47, మసాద, మరియు గ్లోక్ పిస్టల్స్‌తో కాల్పుల సాధన చేశారు. 'వజ్ర' వాహనం నుండి కాల్పులు జరిపి గ్యాస్ షెల్స్‌ను ఆయన పరిశీలించారు. ఆయుధ నైపుణ్యాలను ఆయన పరీక్షించారు.కాల్పుల సాధనలో, ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పోలీసు సిబ్బంది నైపుణ్యాలను ఆయన పరిశీలించారు.కాల్పుల్లో ప్రతిభ చూపిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ ఈ.జి.అశోక్ కుమార్ అభినందించారు.అధికారులు మరియు సిబ్బందికి కాల్పుల గురించి ఆయన దిశానిర్దేశం చేశారు.ప్రతి ఒక్కరూ కాల్పుల్లో పాల్గొని మంచి నైపుణ్యాలను నేర్చుకోవాలని ఆయన కోరుకున్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సేవలు చాలా కీలక

# 24 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : రంగారెడ్డి(జనం రిపోర్టర్ ): శేరిలింగంపల్లి మండల పరిధిలోని దర్గా హుస్సేన్ షావలి ప్రభుత్వఉన్నత పాఠశాలలో చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థులు గత 24 సంవత్సరాల నుండి పూర్వ విద్యార్థుల ఎక్కడెక్కడ ఉండి ప్రభుత్వం పాఠశాలలో చదువుకొని రంగారెడ్డి జిల్లా లోని8,9,10,వ తరగతిలో హాస్టల్లో అన్ని విధాలు సౌకర్యాలు అందించిన వార్డెన్ అమృతరావ్, ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కలిగించిన వార్డెన్ సార్ కు ధన్యవాదాలు తెలిపారు. హాస్టల్లో ఉండాలంటే చదువుతోపాటు సంస్కారాలు మరియు హాస్టల్లో 96 మంది విద్యార్థులకు మూడు పూటలు తిండిని విద్యార్థులకు అందించిన వంట అయినటువంటి జాంగిర్ కి ధన్యవాదాలు తెలిపారు. గత మూడు సంవత్సరాలు హాస్టల్లో ఉండుకుంటూ ప్రభుత్వం పాఠశాలలో విద్యను నేర్చుకున్న విద్యార్థులు అందరము గత 24 సంవత్సరాల నుండి ఎక్కడలేని విద్యార్థులు ఈరోజు అందరం కలిసిన సంఘటనను చూసి పూర్వ విద్యార్థులందరూ ఆనందోత్సవాలలో చేరినారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందించినటువంటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా మా విద్యార్థుల తరఫున ధన్యవాదాలు చెబుతున్నానని తలారి పాండురంగం తెలిపారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఇంతమంది మీ కోరినందుకు ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ఇలాంటి విద్యార్థులు ప్రతి సంవత్సరం ఇలాగే అందరం కుడి జరుపుకొని ఆనందోత్సవాలలో ఉండాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. నాతోటి విద్యార్థిని విద్యార్థులు. అందరము కలిసిన సందర్భంగా ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ప్రతి సంవత్సరం ఒక పండుగలాజరుపుకోవాలని ఆయన అన్నారు.



# రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## వికారాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి ప్రారంభించారు..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నేడు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వికారాబాద్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.వికారాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రోడ్డు ప్రమాదాల బారిన పడి సంవత్సరానికి దాదాపు రెండు లక్షల మంది ప్రాణాల్ని కోల్పోతున్నారు. దీని ప్రభావం ఆయా కుటుంబాల పైనే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ఎంతో ప్రభావం చూపుతుందని,ఈ రోడ్డు ప్రమాదాలని తగ్గించవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రమాదాలు ఈ సందర్భంగా ఆయన ఎప్పుడైనా ఎవరికైనా జరగవచ్చు. నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సూచించారు. ముఖ్యంగా 2 వీలర్ వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ఫోర్ వీలర్ వాహనదారులు కచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలి. పాదచారులు రోడ్డు కుడివైపు వెంబడి అజాగ్రత్తగా నడవకుండా ఎల్లప్పుడూ ఎడమవైపు నడవడంతో పాటు వాహనాల రాకపోకడలను గమనిస్తూ జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని జాగ్రత్తలు తెలియజేశారు. వాహనదారులు, డ్రైవర్లు తమ తమ కుటుంబాలని దృష్టిలో ఉంచుకొని రోడ్లపై అప్రమత్తంగా, అతిజాగ్రత్తగా వాహనాలు నడపాలని, రోడ్ల పైన వెళ్లే ఇతరుల భద్రత కూడా మన బాధ్యతగా భావించాలని, క్షణం ఏమరపాటు కూడా ఎంతో నష్టం చేకూర్చే ప్రమాదానికి, ప్రాణనష్టానికి దారితీస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నెల రోజులపాటు నిర్వహించామని తెలియజేశారు. రానున్న కాలంలో మన వికారాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలని వీలైనంత తగ్గించడమే తమ లక్ష్యమని, సామూహికంగా కృషి చేస్తే దీనిని కచ్చితంగా సాధించగలమని,కావున ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్టీఏ మెంబర్ జాఫర్ గారు మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని కళ్ళ యొక్క ప్రాధాన్యతని వివరించారు.అలాగే నిర్లక్ష్యం కారణంగానే అనేకమంది రోడ్డుపై మరణిస్తున్నారు ఇది ఎంతో బాధాకరమైన విషయం .ఏది కోల్పోయిన తిరిగి పొందగలం కానీ ప్రాణమే పోతే ఏం పొందలేము ఏది సాధించలేము అని అన్నారు. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తూనే రెగ్యులర్ గా హెల్త్ చెకప్ లు చేయించుకుంటూ ఉండాలని, మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపైకి వాహనాలు తీసుకురాకూడదని తెలిపారు. రోడ్డు భద్రతలు పాటించడం వల్ల సమాధానం నివారించవచ్చునని కావున మనం నిర్లక్ష్యం విడిచి అందరం కలిసి బాధ్యతగా వ్యవహరిద్దాం అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలు, స్కూల్ బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ,రవాణా వాహన డ్రైవర్లు సుమారు 100 మందికి పైన పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. రవాణా శాఖ తరపున ఉచితంగా కళ్లద్దాల పంపిణీ జరుగుతుందని ఆర్టీవో వెంకట రెడ్డి గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరెడ్డి ,ఆర్టీఏ మెంబర్ జాఫర్,జోసెఫ్ హాల్ట్ ,లు కిషోర్, శ్రీలక్ష్మి, వరుణ్ కుమార్ ,రజని, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ యాదవ్ , కానిస్టేబుల్స్ రాఘవేంద్ర ,ప్రియాంక గౌడ్, రవాణా శాఖ మినిస్ట్రియల్ స్టాఫ్ మరియు సిబ్బంది, మహావీర్ ఇన్స్టిట్యూట్ వైద్య బృందం, డ్రైవర్లు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వడకాపూర్ జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయురాలు వీణవాణి పైన ఫిర్యాదులపై విచారణకై డీఈఓ ఆదేశం..

### ఆర్జేడి వరంగల్ ఆదేశాల మేరకు పునః విచారణ చేస్తున్నట్లు డీఈవో వెల్లడి


By Regd.Post.
తెలంగాణ ప్రభుత్వము
పాఠశాల విద్యాశాఖ - పెద్దపల్లి.

జూలపల్లి,(జనం రిపోర్టర్ ):జూలపల్లి మండలం వడకాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఊకంటి వీణవాణి విధుల నిర్లక్ష్యం పైన, నిబంధనకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విషయమై చర్యలు తీసుకోవాలని వచ్చిన ఫిర్యాదు పైన ఆర్జేడి వరంగల్ ఆదేశాలు ఇవ్వగా,ఇందుకు సంబంధించి జరిగిన సంఘటనపై పునః విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించగా ఆర్జే డి ఆదేశాల ప్రకారం ప్రధానోపాధ్యాయులు, జెడ్పిహెచ్ఎస్, రాఘవపూర్ ని విచారణ అధికారిగా నియమిస్తూ డిఈఓ,పెద్దపల్లి ఉత్తర్వులు జారీ చేశారు.. ఇట్టి విచారణ పూర్తికాగానే సంబంధించిన ఎంక్వయిరీ రిపోర్టును అనుసరించి వడ్కాపూర్ జెడ్పిహెచ్ఎస్ ఉపధ్యాయురాలు ఊకంటి వీణావాని పై తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఈఓ పెద్దపల్లి తెలిపారు..

# మేదో సంపత్తి హక్కులు పరిరక్షణపై అవగాహన



రేపల్లె (జనం రిపోర్టర్ ):స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లెలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఐ క్యూ ఏ సీ సౌజన్యంతో మేధో సంపత్తి హక్కుల పై ఒక రోజు జాతీయ వెబినార్ నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు గ్లోబల్ మెడికల్ టెక్నాలజీ యూనివర్సిటీ, విశాఖపట్నం కు చెందిన ప్రొఫెసర్ హెచ్ పురుషోత్తం ముఖ్య వక్తగా విచ్చేసి మేధో సంపత్తి హక్కులు మరియు వాటి పరి రక్షణ పై అవగాహన కల్పించారు. ఈ జాతీయ స్థాయి సదస్సుకు దేశ నలుమూలల నుండి దాదాపుగా 250 మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. సి. రవి చంద్ర కుమార్ గారు మాట్లాడుతూ విస్తృత పరిజ్ఞానంగల ఆధునిక సమాజంలో సృజనాత్మక ఆవిష్కరణలకు రక్షణ కల్పించుకోవటానికి ఇలాంటి సదస్సులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ నర్సయ్య, కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ వి వి రవీంద్ర, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ పి. మురళి, పి శ్రీ లక్ష్మి, ఆంగ్ల అధ్యాపకులు కే. బాల గురవయ్య, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎమ్. నిరంజన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

# నేడు ఆత్మకూర్, నర్వ మండల కేంద్రాల్లో మక్తల్ ఎమ్మెల్యే పర్యటన



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నేడు ఆత్మకూరు, నర్వ మండల కేంద్రాలలో పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు, నర్వ మండలాల అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, చెన్నయ్య సాగర్ నాయకులు తులసి రాజ్ యాదవ్ రహమతుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరులోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటలకు డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తారు. అనంతరం నర్వ మండల కేంద్రంలో 10వ తరగతి విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలదే కీలకం




మొగల్తూరు,(జనం రిపోర్టర్ ): ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర కీలకమని నాగిడి రాంబాబు అన్నారు. మొగల్తూరు గ్రామంలో ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వార్త పత్రిక దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు పాల్గొని మాట్లాడారు .సమాజాన్ని జాగృతం చేసేది పత్రికలు అని, పత్రిక రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు,వార్తాపత్రికలలో ఆలోచనలు , ప్రస్తుత సంఘటనలు జీవం పోస్తాయని ఫోర్త్ ఎస్టేట్ గా పత్రికలు ఉండడం గర్వకారణం అని తెలియజేశారు, ఈ సందర్భంగా వివిధ పత్రికల్లో పనిచేస్తున్న విలేకరులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దొంగ శ్రీను బందన విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అసబ్యకరముగా పోస్ట్ లు పెట్టిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన రేపల్లె పోలీసులు



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పై, ఐటీ శాఖా మంత్రి అయిన శ్రీ నారా లోకేష్ పై, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల ముఖ్యమంత్రి ని కించపరుస్తూ, వారి కుటుంబ గౌరవము దిగజార్చే విధముగా ఫేస్ బుక్ లో పోస్ట్ లు పెట్టి వర్గాల, కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తూ, సమాజములో ప్రజాశాంతికి బంగము కలిగించి, ప్రజలను రెచ్చగొట్టే విధముగా ఉద్దేశ పూర్వకముగా తప్పుడు ప్రకటనలు చేసిన హర్ష అను అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లికార్జున తెలిపినారు.

# ఎటపాక మండలం లో గౌరీదేవిపేట .గోగుబాక. సీతాపురం గ్రామాలలో

### అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 12000. వేల రూపాయలు ఆర్థిక సహాయం







ఎట పాక (జనం రిపోర్టర్ ): ఎటపాక మండలం గౌరీదేవిపేట . గ్రామం లో దార రాఘవులు. చింతా నరసమ్మ సీతాపురం గ్రామంలో గరాటా వీరయ్య. గోగుబాక గ్రామంలో ఈసంపల్లి పెంటయ్య అనారోగ్య కారణాల తో మరణించారు వారిది చాలా నిరుపేద కుటుంబమని ఈ విషయాన్ని తెలుసుకున్న జమాల్ ఖాన్ మానవతా దృక్పథంతో మరణించిన కుటుంబానికి తలా ఒక 3000 . రూపాయలు చొప్పున మొత్తం 12000.వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు. పుట్టి రమేష్ బాబు కణితి మధు . శివ కనకరాజు. సర్పంచ్ ,, మారాసు గంగాధర్ జేఎస్పి శ్రీను. బ్రహ్మం గంగరాజు కొండలరావు. లక్ష్మణరావు. భద్రరావు నాగేశ్వరావు జమాల్ ఖాన్చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సురక్షిత ప్రాణానికి హెల్మెట్ తప్పనిసరి..!!
## బైక్ ర్యాలీతో ప్రారంభించిన ఎస్సై అరుణ్ కుమార్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్ ):నవాబుపేట ద్విచక్ర వాహనలు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఆర్ కథల క్రాస్ రోడ్ నుండి మూడు రోడ్ల కూడలిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షణ లేని ప్రయా ణం ప్రమాదకరమని ప్రతి వాహనదారుడు ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ తప్ప నిసరిగా ధరించాలని అన్నారు. ఒక మొబైల్ ఫోన్ కి గ్లాస్ పగిలిపోతే మన మొబైల్ కి ప్రొడక్షన్ క్లాస్ ఎంత అవసరమో అదేవిధంగా హెల్మెట్ కూడా వాహనాలు నడిపేటప్పుడు అంతే జాగ్రత్త ఉంటుంది అని తెలిపారు. అతివేగం ప్రమాద కరమని, . మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరమని అన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై శ్వేత, ఏ ఎస్ ఐ, మురళి, యాదగిరి, హెడ్ కానిస్టేబుల్స్, లక్ష్మణ్, నరసింహారెడ్డి, సిబ్బంది ఆనంద్, నరేష్, గణేష్, ద్విచక్ర వాహనదారులు, నవాబ్పేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, వివిధ గ్రామాల యువకులు, లింగంపల్లి, అర్కతల, నవాబుపేట్, చిట్టి గిద్ద, దాదాపూర్, మాదిరెడ్డిపల్లి, మీనాపల్లి కలాం, యువకులు అందరూ ర్యాలీలో పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు,



## అనారోగ్యంతో ప్రభుత్వ ఉద్యోగి నలిగిల మహేష్ మృతి



రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె పట్టణము లోని 5 వ వార్డ్ లో నివాసము ఉంటున్న నలిగల మహేష్ అను అతను బాపట్ల లోని కో ఆపరేటివ్ ఆఫీస్ నందు జూనియర్ అసిస్టెంట్ పని చేస్తూ ఉంటాడు. అతను గత కొద్ది కాలముగా గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతూ ఉన్నట్లు, అతని భార్య అయిన సాహితి నాలుగు రోజుల క్రితము తన పుట్టింటికి నిజామాబాద్ వెళ్ళినట్లు ది 28/29.12.2025 వ తేదీన అర్ధరాత్రి 12.30 గంటల సమయములో మహేష్ తన భార్య కు ఫోన్ చేసి తనకు చేస్ట్ పెయిన్ వస్తుందని చెప్పినట్లు, సాహితి తన బందువులకు చెప్పగా తన బందువులు నలిగల మహేష్ ను రేపల్లె ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకువేల్లగా డాక్టర్ చూసి చనిపోయినట్లు చెప్పినట్లు, మృతుని భార్య నలిగల సాహితి ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లికార్జున తెలిపినారు

## నల్లబెల్లి పోలీసు శాఖ
## ఆధ్వర్యంలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన సదస్సు




వరంగల్ (జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో వరంగల్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆదేశానుసారము జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వి గోవర్ధన్ మాట్లాడుతూ. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ఇల్లు చేరుకునే విధంగా చూడాలని ఆయన సూచించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తే ప్రమాదవశాత్తు ఏమైనా సంఘటనలు జరిగినట్లయితే ప్రాణాల మీదికి తెచ్చుకునే పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో వాహనదారులు ఎప్పటికప్పుడు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి చట్ట వ్యతిరేకమైన పనులను చేస్తూ కనిపించినట్లయితే వారి గురించి వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని ఆయన సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం. సెల్ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడపడం లాంటి పరిణామాలకు పాల్పడి రోడ్డు ప్రమాదాలకు బలి కాకూడదని ఆయన సూచించారు. ప్రతి వ్యక్తి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి మన వ్యక్తిగత సమాచారాన్ని ఎదుటివారికి తెలవకుండా గోపయ్యంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. అపరిచిత ఫోన్ కాల్ వచ్చిన వాట్సాప్ లో అపరిచిత మెసేజ్లు వచ్చిన వాటిపై రెస్పాండ్ కాకూడదని సూచించారు. అతివేగం హానికరమని గుర్తించి వేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామస్తులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా కలెక్టర్ ను కలిసిన బేడ బుడగ జంగం నాయకులు




కరీంనగర్, (జనం రిపోర్టర్ ):రామడుగు మండలంలో బేడ బుడగ జంగం (ఎస్సీ) కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో స్థానిక ఎమ్మార్వో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని బుధవారం రామడుగు మండలానికి చెందిన బెడ బుడగ జంగం యువకులు, కుల పెద్దలు మండలం నుండి పెద్ద ఎత్తున బయలుదేరి జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతిని కలిశారు.రామడుగు మండలంలో బేడ బుడగ జంగం కులానికి కుల సర్టిఫికెట్ల జారీ విషయంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని,అలాగే తమ పిల్లలు గురుకులాల్లో విద్యను అభ్యసించడానికి కుల దృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఇవ్వాలని కోరినా కూడా కనీసం స్పందించడం లేదని తమ బాధను కలెక్టర్కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక ఎమ్మార్వో తో మాట్లాడి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ నిరంతర ప్రక్రియ చేస్తామని హామీ ఇచ్చినట్లు బేడ బుడగ జంగం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం జిల్లా నాయకులు,యూత్ కమిటీ అధ్యక్షులు పురాణం రమేష్,ప్రధాన కార్యదర్శి విభూది రమేష్,సంఘం పెద్దలు కళ్లెం గంగారం,గంగారం, సభ్యులు భూతం మల్లేష్, గోపాల్,సంపత్,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ఎస్ పి పి రోడ్డులో బుధవారం ఓ భారీ వాహనం రోటరీ క్లబ్ మలుపు తిప్పే క్రమంలో విద్యుత్ స్తంభం కు అంగుళాల దూరంలో వెళ్ళింది. డ్రైవర్ ఏమాత్రం ఏమరపాటుతో ఉన్న పెను ప్రమాదమే జరిగేది. విద్యుత్ స్తంభాన్ని ఢీకొడితే పదుల సంఖ్యలో ప్రాణాలు గాలిలో కలిసేయని స్థానికులు ఆరోపించారు. ఈ రహదారిలో వేళ్ళ పాళ్ళ లేకుండా భారీ వాహనాలు రాకపోకలు సాగించటంతో పాదాచారులతోపాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దశాబ్దాలుగా పత్రికల ద్వారా అధికారులకు హెచ్చరికలు చేస్తున్న షరా "మామూలే"అంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ మలుపు వద్ద గతంలో వాహనాలు గుద్ది విద్యుత్ స్తంభాల దిమ్మెలు విరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ రహదారిలో భారీ



వాహనాల రాకపోకలు సమయపాలన పాటించాలని మునిసిపల్, పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యాపారాలు పెడచెవిన పెట్టి ప్రమాదాలకు అవకాశం ఇస్తున్నారని ప్రజలు అంటున్నారు. అధికారులు చర్యలు చేపట్టి పొంచి ఉన్న ప్రమాదాన్ని తప్పించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలి.




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డ్వామా పీడీ వి. శంకర్ పాల్గొన్నారు.2023-24 సంవత్సరానికి సంబంధించి మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల వివరాల తనిఖీ చేశారు. మండల పరిధిలో తొమ్మిది రకాల పనులకు గాను 9.18. 28,48 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. సామాజిక తనిఖీలు వివిధ పనులపై సిబ్బంది చేయని పనులకు చేసినట్లు వివిధ గ్రామాలలోని సిబ్బంది నిర్వాకాన్ని గుర్తించి 1.52.525 లక్షలు రికవరీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరు వంద రోజులు పని కల్పించే విధంగా సిబ్బంది విధిగా పనిచేయాలని హెచ్చరించారు. అలానే గ్రామాల్లో ఉపాధి హామీ పనుల కూలీలకు జాబు కార్డులు తప్పనిసరిగా జారీ చేయాలని సూచించారు. విధిగా పని స్థలంలో మౌలిక వసతులు పక్కాగా ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నూరు శాతం అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మ లీలతో పాటు ఎంపీడీవో చంద్రశేఖరరావు, ఏపీఓ జి గణేష్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఉచిత పశువైద్య శిబిరం.



వెల్గటూర్,(జనం రిపోర్టర్ ):జగిత్యాల జిల్లాఎండపల్లి మండలం కొత్తపేటలోప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ఆదేశాల మేరకు బుధవారం మండల పశు వైద్యాధికారి డాక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.దీనిలో 32 గేదెలకు గర్భకోశ పరీక్షలు, 20 చూడి పరీక్షలు,60సాధారణ చికిత్సలు మొత్తంగా 112మంది పశువులకుచికిత్సలుఅందించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులుతిరుపతి,శ్రీప్రియ,పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సడ్లపల్లి అష్రాఫ్ టీం పై చేలరేగిన జాబు.....



హిందూపురం (జనం రిపోర్టర్ ): హిందూపూర్ పట్టణంలో జరిగిన ఎంజీఎం మైదానంలో జరిగిన మేళ పురం మరియు సడ్లపల్లి అష్రఫ్ టీం పై 101రన్నులు కొట్టి జాబు చెలరేగాడు. మేల పురం జట్టు 89 పరుగులు తొ విజయం సాధించింది. మేళ పురం యువకుడు జాబు 37 బంతుల్లో 101 రన్ను లు కొట్టి జట్టును గెలిపించడం లో ముఖ్య పాత్ర వహించాడు.

# గత వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):గత వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం రూ. 10 లక్షల కోట్లు అప్పు - బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారంలక్షా 40 వేల కోట్లు చెల్లింపు భారం... ఆర్థిక వ్యవస్థ దివాళా- గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించింది. అప్పులు కూడ పుట్టని స్థితి ఏర్పడింది. ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాలి. ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారింది.

### జగన్ పెట్టిన బకాయిలు కొన్ని...

1) డిగ్రీ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు - రూ.2,832 కోట్లుఫీజు రీయంబర్స్ మెంట్ - రూ.450 కోట్లుచిక్కిలు, కోడిగుడ్లు - రూ.256 కోట్లువసతి దీవెన - వసతి దీవెన - రూ.989 కోట్లు2) ఆరోగ్య శ్రీ బకాయిలు - రూ.1800 కోట్లు3) ధాన్యం బకాయిలు - రూ.1600 కోట్లు4) ఉద్యోగులకు బకాయిలు - రూ. 20,000 కోట్లు5) ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు - రూ.19,000 కోట్లు6) గృహ నిర్మాణం బకాయిలు - రూ.7,800 కోట్లు7) ఉపాధి హామీ బకాయిలు - రూ.2,100 కోట్లుఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నవి. ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదు.తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారు.జగన్ విలాసాలు, జల్సాలకు ప్రభుత్వ ధనం దుబారా రూ.19,871.35 కోట్లుసెంటు పట్టాల పేరుతో దోపిడీ - రూ.7,000 కోట్లురేషన్ బియ్యంలో దోపిడీ - రూ.7,000 కోట్లుసచివాలయాలకు వైసీపీ రంగులు వేసేందుకు, తొలగించేందుకు - రూ. 3,000కోట్లుతాడేపల్లి ప్యాలెస్ వద్ద 986మంది సెక్యూరిటీ ఖర్చు - రూ. 1,000కోట్లుసర్వేరాళ్ల మీద జగన్ ఫోటోలకు ఖర్చు - రూ.700 కోట్లురుషికొండపై విలాసవంతమైన భవన నిర్మాణం - రూ. 600కోట్లు ప్రకటనల పేరుతో సాక్షికి దోచిపెట్టిన మొత్తం - రూ. 500కోట్లుతాడేపల్లి ప్యాలెస్ నిర్వహణకు ప్రజాధనం ఖర్చు - రూ. 15.25కోట్లుపట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు - రూ.13కోట్లుతాడేపల్లి ప్యాలెస్ కి ఐరన్ ఫెన్సింగ్ కోసం ప్రజాధనం ఖర్చు - రూ.12.85కోట్లుప్యాలెస్ ప్రహరీ నిర్మాణానికి ప్రజాధనం ఖర్చు - రూ. 10కోట్లుతాడేపల్లి ప్యాలెస్ లో పెన్ను, పేపర్ల ఖర్చు - రూ.9.84కోట్లుప్యాలెస్ ముందు రోడ్డు నిర్మాణం కోసం ఖర్చు - రూ. 5కోట్లుజగన్ జమానాలో ఎగ్ పఫ్ లు తినడానికి అయిన ఖర్చు - రూ.3.6కోట్లుమద్యం షాపుల్లో ఎలుకలు పట్టడానికి అయిన ఖర్చు - రూ. 1.36కోట్లుజగన్ ఫ్యామిలీతో పర్సనల్ టూర్ ఖర్చు - రూ. 22.52లక్షలుప్యాలెస్ లో తాత్కాలిక పనుల ఖర్చు - రూ. 22.50లక్షలుమొత్తం - రూ. 19,871.35 కోట్లుజగన్ రెడ్డి కుటుంబ లూటీ రూ.8 లక్షల కోట్లుఅయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ కు అనుమతులు.. ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారు. ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టాడు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళు ,, రేషన్ బియ్యంలో చేతివాటం చూపారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడు.

1. లిక్కర్ కమిషన్ - రూ. 1,05,000 కోట్లు2. 22(ఏ), అసైన్డ్ భూముల కుంభకోణం - రూ.1,00,000 కోట్లు3.ఇండోసోల్(జగన్ బినామీ) కుంభకోణం - రూ.75,000 కోట్లు4.జి.ఐ.ఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణం -రూ.50,000 కోట్లు5. టీడీఆర్ బాండ్ల కుంభకోణం - రూ.50,000 కోట్లు6.విశాఖ భూముల కుంభకోణం రూ.40,000 కోట్లు7.ఇసుక దోపిడీ రూ.60,000 కోట్లు 8.ఎర్రచందనం కుంభకోణం - రూ.25,000 కోట్లు9.గ్రావెల్ దోపిడీ - రూ.22,000 కోట్లు10.సిలికా, బీచ్ శాండ్, క్వార్ట్జ దోపిడీ - రూ.17,000 కోట్లు11.గంజాయి, డ్రగ్స్ వాటా - రూ.37,000 కోట్లు12.ప్రభుత్వ కొనుగోళ్లలో కమిషన్లు రూ.16,000 కోట్లు13.కూకట్పల్లిలో 11 ఎకరాలు, లేపాక్షి భూములు - రూ. 15,000 కోట్లు14. స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్ ఫార్మర్ల కొనుగోలు, తదితరాల్లో - రూ. 15,000 కోట్లు15. కోవిడ్ మందులు, కిట్ల కొనుగోళ్లలో - రూ.14,000 కోట్లు16.భారతి సిమెంట్ దోపిడీ - రూ.12,000 కోట్లు17.రేషన్ బియ్యం కుంభకోణం - రూ.7,000 కోట్లు18. ఇళ్ల స్థలాల కొనుగోలు కుంభకోణం - రూ.7,000 కోట్లు19.బైజూస్, విద్యా కానుక, నాడు-నేడు - రూ.4,500 కోట్లు20. పోర్టుల్లో అవినీతి - రూ.4,000 కోట్లు21.సాగునీటి ప్రాజెక్టుల్లో కమిషన్లు - రూ.2,500 కోట్లు22.సాక్షికి ప్రకటనల రూపంలో దోపిడీ - రూ.1,600 కోట్లు23. అమూల్ కమిషన్ - రూ.1,000 కోట్లు24.జే ట్యాక్స్ - రూ.40,000 కోట్లు25.సీబీఐ ఛార్జిషీట్లో నిర్ధారించినవి - రూ.43,000 కోట్లు26.సీబీఐ నిర్ధారించాల్సిన ఆస్తుల విలువ - రూ.60,000 కోట్లు

**మొత్తం - రూ. 8,23,600 కోట్లు**

ఈ కారణాలన్నింటివల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసింది. ఇది నేటి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండగా తయారైంది. ప్రజలపాలిట శాపంగా మారిందని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.

# మృతులకు మోడీ సంతాపం



న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో విషాదం చోటుచేసుకుంది. బుధవారం మౌని అమావాస్య సందర్భంగా కోట్లాది మంది భక్తులు త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానాలు చేసేందుకు ఎగబడ్డారు. దీంతో ఒక్కసారిగా అక్కడ తొక్కిసలాటకు గురై 15 మంది భక్తులు మృతి చెందారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. 'ఈరోజు ఉదయం ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఘటన చాలా విచారకరం. ఈ ఘటనలో తమ ఆత్మీయ భక్తులను కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని మోడీ ఎక్స్ వేదికగా తెలిపారు. కాగా, ఈ తొక్కిసలాటలో మృతి చెందినవారికి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ తన సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై ఆయన తీవ్రంగా విమర్శించారు. విఐపి కల్చర్‌ని బిజెపి ప్రభుత్వం నిలిపివేయాలని, సామాన్య భక్తుల కోసం మెరుగైన ఏర్పాటు చేయాల్సిందని ఆయన అన్నారు.

## మహాకుంభమేళా తొక్కిసలాటపై స్పందించిన పలువురు నేతలు



ప్రయాగ్‌రాజ్ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాలో ఈరోజు తెల్లవారుజామున జరిగిన తొక్కిసలాట ఘటనపై పలువురు నేతలు స్పందించారు. ఈ దుర్ఘటనలో 20 మంది వరకు యాత్రికులు చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. ఈ ఘటనపై తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఆ కుటుంబాలను ఆదుకోవాలని, గాయపడిన వారికి సరైన వైద్యం అందించాలని కోరారు. రాష్ట్రం నుంచి అవసరమైన సాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ తొక్కిలాట ఘటనపై తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరమని, 20 మంది చనిపోవడం ఆవేదనకు గురి చేసిందన్నారు. మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. ఇదొక దురదృష్టకర ఘటన అని పవన్ పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లిన వారు అధికారుల సూచనలు పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తొక్కిసలాటలో చనిపోయిన మృతుల కుటుంబాలకు జనసేనాని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కెనడా కమిషన్ ఆరోపణలను తిరస్కరించిన భారత్



న్యూఢిల్లీ : ఎన్నికలలో జోక్యంపై కెనడా కమిషన్ 'దూషణలను' భారత్ తిరస్కరించింది. నివేదికలో భారత్‌పై వెల్లడించిన పరోక్ష దూషణలను తిరస్కరిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) మంగళవారం రాత్రి విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. వాస్తవానికి కెనడా భారత అంతర్గత వ్యవహారాల్లో నిరంతరం జోక్యం చేసుకుంటోందని పేర్కొంది. అక్రమవలసలు, వ్యవస్థీకృత నేర కార్యకలాపాల వాతావరణాన్ని సృష్టిస్తోందని వెల్లడించింది. కొన్ని విదేశీ ప్రభుత్వాలు కెనడా ఎన్నికలలో జోక్యం చేసుకుంటున్నాయనే ఆరోపణలపై దర్యాప్తు నివేదికను కెనడా కమిషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలలో మూడు రాజకీయ పార్టీల అభ్యర్థులకు రహస్యంగా ఆర్థిక సహాయం అందించడానికి భారత ప్రభుత్వం ఏజెంట్లను వినియోగించినట్లు అనుమానిస్తున్నట్లు కెనడా వార్తా పత్రికలో ప్రచురించింది. 2023 సెప్టెంబర్‌లో ఎన్నికలలో విదేశీ జోక్యం ఆరోపణలపై కెనడా ప్రధాని ట్రూడో జస్టిస్ మేరీ జోస్ హౌగ్ నేతృత్వంలో కమిటీని నియమించారు. ఎన్నికలలో జోక్యం చేసుకున్నాయని ఆరోపించిన చైనా, రష్యా మరియు ఇతర దేశాలపై ఈ కమిషన్ విచారణ చేపట్టింది.

## యమునాలో 'విషం' విమర్శలు

### ఆధారాలు చూపాలని కేజ్రీవాల్‌కు ఇసి లేఖ



న్యూఢిల్లీ : హర్యానాలోని బిజెపి ప్రభుత్వం యమునా నదిలోకి కావాలనే పారిశ్రామిక వ్యర్థాలను వదులుతోందని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన విమర్శలపై ఎన్నికల సంఘం స్పందించింది. ఈ విమర్శలకు సంబంధించిన ఆధారాలను బుధవారం రాత్రి 8 గంటల్లోపు అందించాలని ఆప్‌కు లేఖ రాసింది. హర్యానా నుంచి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నదిలో అమోనియం స్థాయి ఆరు రెట్లు అధికంగా ఉందని ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం విమర్శిస్తోంది. వీటివల్ల నగరవాసులకు ఆరోగ్య సమస్యలు వస్తాయని, ఈ విషయాలన్నీ హర్యానా ప్రభుత్వానికి తెలిసినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారని పేర్కొంది. నదిలో విషం కలపడం ద్వారా ప్రజలను హతమార్చాలని హర్యానా ప్రభుత్వం చూస్తోందని కేజ్రీవాల్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిషి కూడా యమునను కలుషితం చేయడం 'జల ఉగ్రవాదం'గా పేర్కొన్నారు. యమునాలో వ్యర్థాల వివాదంపై హర్యానా ప్రభుత్వం నుంచి ఎన్నికల సంఘం ఇటీవల వివరణ కోరింది.

# ఒప్పందాలు.. పొలికేకలు..




ఆకలి కేకలు ఒకచోట.. అన్నపు రాసులు మరోచోట అన్నాడో కవి. ప్రస్తుతం రాష్ట్రంలోని పరిస్థితులకు సరిగ్గా సరిపోయే వాక్యాలివి. భారీగా పెట్టుబడులను పట్టుకొస్తామంటూ ముఖ్యమంత్రి రేవంతుడు దావోస్‌లో పర్యటిస్తున్నారు. అదే సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒరిస్సాలో పర్యటించి వచ్చారు. గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రుల జాతీయ సమావేశంలో పాల్గొన్న ఆయన తెలంగాణలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు రూ.1.63 లక్షల కోట్లు ఇప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. గనుల రంగంలో సంస్కరణలు తెస్తామంటూ అదే వేదిక మీద నుంచి కిషన్‌రెడ్డి నొక్కి వక్కాణించారు. సరిగ్గా అదే రోజు రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లా మైలారంలోని ప్రజలు తమ ప్రాంతంలోని గుట్ట (తెల్లరాయి నిక్షేపాలు)ను కబళించి, మైనింగ్ జరపటానికి వీల్లేదంటూ ఆందోళనకు దిగటం గమనార్హం. వారిలో ఓ ఇద్దరు ఏకంగా ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు కూడా. ఈ దృష్టాంతాలన్నింటినీ పరిశీలిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు తేటతెల్లమవు తున్నాయి. గతంలో నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసనలు పెల్లుబికాయి. ఆ సందర్భంగా సీపీఐ(ఎం), ఇతర వామపక్షాలు అక్కడి గిరిజనులకు అండగా నిలిచాయి. ఇప్పుడు కేంద్ర మంత్రి చెబుతున్న 'గనుల సంస్కరణలు' ఏ రకంగా ఉంటాయో ఆయనే చెప్పాలి. ఎందుకంటే రాష్ట్రంలోనే కాదు.. దేశవ్యాప్తంగా పలు గిరిజన ప్రాంతాల్లో మైనింగ్, ఇతరత్రా తవ్వకాలపై ఆందోళనలు కొనసాగాయి. కానీ సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు యధేచ్ఛగా కట్టబెడుతున్న బీజేపీ ఆయా సంస్థల ప్రయోజనాల కోసం ఆదివాసీల జీవితాలను ఫణంగా పెడుతున్నది. పర్యావరణానికి, నదీ జలాలకు పెనుముప్పు వాటిల్లుతుందంటూ సామాజికవేత్తలు నెత్తీనోరు బాదుకుంటున్నా వినకుండా కేంద్రం ఇష్టానుసారంగా వ్యవహరిస్తోంది. దీనిపై పెదవి విప్పని రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్‌కు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు వెళ్లిన పౌరహక్కుల నేతలను అడ్డుకోవటం శోచనీయం. అంటే కేంద్ర పాపంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా పాలుపంచుకోవాలను కుంటోందా? ఈ విషయమై రేవంత్ సర్కార్ స్పష్టతనివ్వాలి. మరోవైపు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, వ్యవసాయ కార్మికులకు ఆర్థిక సాయం (ఆత్మీయ భరోసా), ఆసరా పించన్ల పెంపునకు సంబంధించి మంగళవారం నుంచి ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ప్రతీ గ్రామంలోనూ లబ్దిదారులు బారులు తీరుతున్నారు. ఇది రాష్ట్రంలో గూడు లేని పేదలు, ఆసరా దొరకని వృద్ధులు, పూట గడవని వ్యవసాయ కూలీల గోసకు నిదర్శనం. ప్రతీ ఊర్లోనూ 20 నుంచి 30 మంది లబ్దిదారులనే ఎంపిక చేసి, మిగతా వారికి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటూ అధికారులు సూచించటం విడ్డూరం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజులకే 'ప్రజాపాలన' అంటూ హడావుడి చేసిన సర్కారు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా తదితరాల కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇది జరిగి ఏడాది గడిచిన నేపథ్యంలో మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని చెప్పటం పేదల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట. ఇవన్నీ కాలయాపన చేసే చర్యలేనంటూ ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు విమర్శిస్తున్న నేపథ్యంలో అర్హులైన పేదలందరికీ పథకాలను చేరువ చేయటం ద్వారా సర్కారు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియంటూ ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ప్రకటించినప్పటికీ ఆచరణలో అది ఎంతవరకు అమలవుతుందనేది ప్రశ్నార్థకం. దీనిపై ప్రజల్లో ఉన్న అనుమానాలు, అపోహలను ప్రభుత్వం పోగొట్టాలి. అందుకోసం పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసర ముంది. గ్రామాలు, పట్టణాల్లో లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందనే ఆరోపణలు వెల్లువెత్తు తున్న దరిమిలా పార్టీలకు అతీతంగా అందరికీ సమన్యాయం చేస్తామన్న భరోసాను కల్పించాలంటూ పేదలు వేడుకుం టున్నారు. దావోస్‌కు వెళ్లి పెట్టుబడులు తేవటం మంచిదే. కానీ చంద్రబాబు కాలం నుంచి ప్రతీ ముఖ్యమంత్రి దావోస్‌కు పయనమవుతున్నారు. ఇన్ని కోట్లు, అన్ని కోట్ల రూపాయలు పెట్టుబడులొస్తున్నాయంటూ ప్రకటిస్తున్నారు. నిజానికి అవన్నీ ఎక్కడికి పోయినాయో ఏలినవారికే తెలియాలి. అంతకంటే ముందు రాష్ట్రంలోని పేదలకు కూడు, గూడు, బట్ట తదితర ప్రాథమిక అవసరాలను తీర్చటం ముఖ్యం. ఈ దిశగా రేవంత్ సర్కార్ దృష్టి సారించాలి.

# బాలికల పథకం.. లోపాలు అధికం




దేశంలో బాగా పాతుకుపోయిన లింగ వివక్షను నిర్మూలించడానికి, బాలికల మనుగడ స్థిరంగా వృద్ధి చెందడానికి, వారికి తగిన భద్రత కల్పించడానికి, వారికి చదువులు కొనసాగించడానికి వీలుగా 2015లో కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పడావో పథకాన్ని అమలులోకి తెచ్చింది. వాస్తవానికి ఈ పథకం పరిధి తక్కువే అయినప్పటికీ, బహిష్టు ఆరోగ్యం తదితర సమస్యలను పరిష్కరించడం, క్రీడారంగంలో బాలికలకు భాగస్వామ్యం కల్పించడం తదితర ప్రయోజనాలతో విస్తరించింది. గత పదేళ్లుగా అమలవుతున్న ఈ పథకం ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటున్నట్టు అధ్యయనాల్లో వెల్లడైంది. ఈ పథకానికి నిధుల కేటాయింపు తగినంతగా లేదని, కేటాయించిన నిధులు కూడా సరిగ్గా వినియోగం కావడం లేదని కాగ్ ఆక్షేపించింది. అలాగే మహిళా సాధికారత కమిటీ (2021)కూడా ఈ పథకానికి కేటాయిస్తున్న నిధులు చాలా తక్కువగా ఉంటున్నాయని, 2016 2019 మధ్యకాలంలో ఈ పథకానికి రూ. 446.7 కోట్లను కేటాయించగా, అందులో 80 శాతం కేవలం మీడియా ప్రచారానికే వెచ్చించారని ఆక్షేపించింది. ఇటీవల ఈ పథకం అమలుపై 161 జిల్లాల్లో అధ్యయనం చేయగా ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని బయటపడింది. పథకం మంచిదే కానీ ఫలితమే సరిగ్గా అందడం లేదు. గత పదేళ్లలో ఈ పథకం వల్ల వస్తున్న మార్పులు అంతంత మాత్రమే. తల్లిదండ్రుల మనస్తత్వాల్లో విప్లవాత్మకమైన మార్పులు రావలసి ఉంది. దేశంలో జననాల్లోనూ లింగ నిష్పత్తి అబ్బాయిలకు అనుకూలంగా, వక్రంగానే ఉంటోంది. అమ్మాయిల కన్నా అబ్బాయి పుడితేనే గొప్పగా భావించడం పరిపాటిగా వస్తోంది. కూతుళ్ల కన్నా కొడుకులకే అన్నిటిలోనూ ప్రాధాన్యత కల్పిస్తుంటారు. ఆదాయం, అక్షరాస్యత రేటు పెరిగినా, సంతాన రేటు పతనమవుతోంది. లింగ ఎంపిక విధానాల అనుసంధానం కుటుంబాలకు సులభం కావడంతో తక్కువ సంఖ్యలో బాలికలు జన్మిస్తున్నారు. ఉదాహరణకు అత్యధిక ఆదాయం గల తమిళనాడు, హర్యానా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో లింగ నిష్పత్తి జాతీయ సరాసరి కన్నా తక్కువగా ఉంటోంది. ఈ బేటీ బచావో, బేటీ పడావో పథకం లక్ష్యం బాలికల అక్షరాస్యత, చదువుల కోసం పిలుపు ఇవ్వడమే కాకుండా వారికి సామాజిక సాధికారత కల్పించడానికి కృషి చేయడం కూడా. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే డేటా ప్రకారం జననాల్లో లింగ నిష్పత్తి గత కొన్నేళ్లుగా అభివృద్ధి చెందింది. 2015లో ప్రతి వెయ్యి మంది బాలురకు దాదాపు 919 మంది బాలికలు ఉండగా, 202021లో ప్రతి వెయ్యి మంది బాలురకు 929 మంది బాలికలుగా అభివృద్ధి కనిపించింది. ఏటా బాలికలు 'అదృశ్యం' కావడం సరాసరిన 2010లో దాదాపు 4,80,000 వరకు ఉండగా, 2019లో 4,10,000 వరకు తగ్గింది. ఇక్కడ అదృశ్యం అంటే బాలికలు గల్లంతు కావడం అని భావించకూడదు. ఆ మేరకు ఆడపిల్ల పుట్టుకను వద్దనుకొనే సంఖ్యగా పరిగణించాలి. ఈ బేటీ బచావో పథకం ప్రారంభించిన తరువాత గర్భధారణల రిజిస్ట్రేషన్ వేగంగా చేయించుకోవడం, అంటే గర్భాల ప్రారంభ నమోదు, సంస్థాగత ప్రసవాలు పెరిగాయి. శిక్షణ పొందిన, సమర్థులైన ఆరోగ్య సిబ్బంది మొత్తం పర్యవేక్షణలో ఆ వైద్య సంస్థలో బిడ్డకు జన్మనివ్వడాన్ని సంస్థాగత ప్రసవాలుగా పేర్కొంటారు. గర్భం దాల్చిన తొలి మూడు నెలల్లో యాంటీ నేటల్ కేర్ నమోదు 10 శాతం పెరిగింది. ఆస్పత్రుల్లో కాన్పుల శాతం 87 నుంచి 94 శాతం పెరిగింది. దీనికి అనుబంధంగా ప్రారంభమైన సుకన్యా సమృద్ధి యోజన కూడా ప్రజల్లో వ్యాపించింది. ఇక విద్యారంగానికి సంబంధించి పాఠశాలల్లో బాలికల స్థూల నమోదు నిష్పత్తి (గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో) తగినంతగా పెంచాలని బేటీ బచావో బేటీ పడావో పథకం ముఖ్యలక్షాలలో ఒకటి. వారిని పాఠశాలల్లోనే ఉంచి చదువులు చెప్పించడం పైనే దృష్టి కేంద్రీకరిస్తారు. యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (ఏకీకృత జిల్లా సమాచార వ్యవస్థ) వివరాల ప్రకారం సెకండరీ స్థాయిలో బాలికల స్థూల నమోదు నిష్పత్తి 80.97% నుంచి 79.4% వరకు స్వల్పంగా తగ్గినప్పటికీ హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్‌లో 201516 లో బాలికల స్థూల నమోదు నిష్పత్తి 56.4 శాతం ఉండగా, 202122లో 58.2 శాతం వరకు పెరగడం విశేషం. తల్లిదండ్రులు ఈ పథకం ఆసరాగా స్కాలర్ షిప్పుల ద్వారా అవగాహన ప్రచార కార్యక్రమాల ద్వారా తమ ఆడపిల్లలను చదువుల్లో ప్రోత్సహించడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఆడపిల్లల చదువుల విషయంలో ఈ పథకం వాస్తవ ప్రభావం విస్తృత పరిధిలో అర్థం చేసుకోవలసి ఉంది. పాఠశాలల్లో బాలికల నమోదు సంఖ్య పెరిగితే లింగ ఆధారిత డ్రాపౌట్ రేట్లు చెప్పుకోతగినంతగా తగ్గుదల ఉండదు. 202223, 202324 లో సన్నాహక, మధ్యస్థాయిల్లో బాలికల డ్రాపౌట్లు బాలుర కన్నా ఎక్కువగా ఉన్నా, సెకండరీ స్థాయికి వచ్చేసరికి ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పాఠశాలలకు బాలికలు మానేయడం ముఖ్యంగా బాల్యవివాహాలు, ఇంటి పనులు, శానిటేషన్ సౌకర్యాల లోపం, తదితర కారణాలతోపాటు ఇతర సమస్యలు కూడా తోడవుతున్నాయి. భారతీయులు చాలా మంది ఆడపిల్లల కన్నా మగపిల్లలకే ప్రాధాన్యం ఇవ్వడం ఇప్పటికీ కొనసాగుతోంది. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ 5 సర్వే డేటా ప్రకారం 80 శాతం మంది తమ జీవితకాలంలో కనీసం ఒక కొడుకునైనా కనాలన్న కోరికను బయటపెట్టారు. ప్రపంచ లింగ వ్యత్యాస నివేదికలో భారత్ స్థానం చాలా దుర్బలంగా ఉంది. లింగ సమానత్వంలో ప్రస్తుత స్థితి భయంకర చిత్రాన్ని ఆవిష్కరించింది. ఈ విషయంలో దేశం చేయవలసింది ఎంతో ఉంది.

# వైసిపిలో ఏం జరుగుతోంది..?



వైసిపిలో ఏం జరుగుతోంది? తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. వైసిపి నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆళ్ల నానీల తర్వాత ఇప్పుడు విజయసాయి రెడ్డి కూడా రాజీనామా చేశారు. ముందు ముగ్గురు రాజీనామాల్లో అంత ప్రత్యేకత ఏమీ లేకపోయినా స్వయం ప్రకటిత జగన్ ఆత్మఅయిన విజయసాయిరెడ్డి రాజీనామా ప్రత్యేకమైనది. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నట్టు ట్వీట్ చేసిన ఆయన, జగన్ కష్టకాలంలో ఉన్నప్పుడు, అది కూడా జగన్ లండన్‌లో ఉన్న సమయంలో హ్యాండ్ ఇచ్చారు. ఇలా ముఖ్యనాయకులు బయటకు వెళ్లిపోవడం వల్ల వైఎస్‌ఆర్‌సిపి బలహీనపడుతుందా? కాకినాడ పోర్టు విషయంలో జరిగిన అక్రమాల కేసులో విజయసాయిరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 'తిమింగలం తెలివిగా వల నుంచి తప్పించుకోవడానికే రాజీనామా చేసింద'ని క్షేత్రస్థాయిలో ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి, కష్టకాలంలో విడిచిపోతున్నారని, 'పదవులూ ఆస్తులూ మీకూ, కేసులు మాకా?' అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అయినా సరే, విజయసాయి రెడ్డి విషయంలో నాయకులనుంచి కార్యకర్తలవరకూ ఎవరూ సానుభూతి ప్రకటించడం లేదు. ఎవరూ రాజీనామా చేసినా పోతే పోనీ అన్నట్లుగానే వ్యవహారం ఉంది. వైఎస్‌ఆర్‌సిపి ఏర్పడి దాదాపు 12 ఏళ్లు కావొస్తున్నా.. ఆ పార్టీకి ఓటర్లు ఉన్నారు కానీ, సంస్థాగత నిర్మాణం సరిగా లేదు. 2024 ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత కూడా అధినేత ఏకపక్ష నిర్ణయాలను మానుకోవడం లేదు. నాయకులు రాజీనామా చేసినప్పుడు సయోధ్య చేసే ప్రయత్నాలు కూడా చేయకపోవడం దీనికి నిదర్శనం. వైఎస్ షర్మిల మొదలుకొని, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, విజయసాయి రెడ్డి లాంటి జగన్ ఆప్తులు బయటకెళ్లడం వల్ల వైఎస్‌ఆర్‌సిపి పనైపోయిందనుకోవడం అపోహ మాత్రమే. ఆప్తులు బయటకు వెళ్లడం వల్ల జగన్ నైతిక స్థైర్యం దెబ్బతింటుందేమోగానీ, పార్టీ దెబ్బతినే అవకాశం లేదు. ప్రాంతీయ పార్టీలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న నాయకులే ముసలం సృష్టించే ప్రయత్నం చేస్తారు. 2019లో టిడిపి ఓడగానే ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు సిఎం రమేశ్, సుజనా చౌదరి, టిజి వెంకటేశ్, గరికపాటి మోహన్ రావు రాజీనామా చేసి, బిజెపిలో చేరారు. వీరు కూడా చంద్రబాబు నాయుడికి అత్యంత సన్నిహితులుగా పేరుపొందినవారే. వీళ్లు పార్టీనుంచి వేరుపడటంవల్ల టిడిపికి కలిగిన నష్టం సున్నా. అప్పుడు చంద్రబాబు నాయుడి కుటుంబం విదేశాల్లో ఉన్నప్పుడే టిడిపి రాజ్యసభ సభ్యులు రాజీనామా చేసినట్లు, ఇప్పుడు జగన్ విదేశాల్లో ఉన్నప్పుడే సాయిరెడ్డి రాజీనామా చేయడం యాదృచ్ఛికమా? బిజెపి ప్లానా? అనే అనుమానాలు ఉన్నాయి. ఆంధ్ర రాష్ట్రాల్లో కర్మ ఏంటంటే అటు టిడిపి, ఇటు వైఎస్‌ఆర్‌సిపి కేసుల్లో చిక్కుకోవడంవల్ల బిజెపి ప్రాంతీయ పార్టీల భుజం మీద తుపాకీపెట్టి కాలుస్తోంది. 2019 నుంచి 2024 మధ్య వైసిపి భుజం మీద తుపాకీ పెట్టి టిడిపిని కూల్చాలని ప్రయత్నించిన బిజెపి, ఇప్పుడు టిడిపి భుజం మీద తుపాకీ పెట్టి వైఎస్‌ఆర్‌సిపిని కూల్చే ప్రయత్నం చేస్తోందని చర్చించుకుంటున్నారు.కానీ, బిజెపి, టిడిపి కలిసి వైఎస్‌ఆర్‌సిపిని అంతం చేయడం కల్లగానే భావించాలి. మాయల ఫకీర్ ప్రాణం పక్షిలో ఉన్నట్టు వైఎస్‌ఆర్‌సిపి భవిష్యత్తు కాంగ్రెస్ మీదే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం వైఎస్‌ఆర్‌సిపి ఓటర్లంతా కాంగ్రెస్ ఓటర్లే. కాంగ్రెస్ పార్టీకి గతంలో బలంగా మద్దతిచ్చిన ఎస్‌సి మాల, ముస్లింలు, రెడ్లు, కాపులు, క్రిస్టియన్లు, బ్రాహ్మణులే ఇప్పుడు వైఎస్‌ఆర్‌సిపి ప్రధాన ఓటర్లుగా ఉన్నారు. వీళ్లు ఎప్పుడూ టిడిపికి, దానితో కూటమికట్టే పార్టీలకు వ్యతిరేకంగానే ఉంటారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి అకాల మరణం, తెలంగాణ ఉద్యమం కలిసి ఆంధ్రాలో కాంగ్రెస్‌ని పాతాళంలోకి తొక్కాయి. 2014 నాటికి నోటాతో పోటీపడే స్థాయికి పరిస్థితి దిగజారింది. 2014లో నందిగామ ఎన్నికలో వైఎస్‌ఆర్‌సిపికి 46.9 శాతం ఓట్లు రాగా, కాంగ్రెస్‌కి 1.3 శాతం ఓట్లు వచ్చాయి. అక్కడి నుంచి గెలిచిన టిడిపి అభ్యర్థి తంగిరాల ప్రభాకర్ రావు మరణించడంతో వెంటనే ఉప ఎన్నిక వచ్చింది. ఆ ఉప ఎన్నికలో వైఎస్‌ఆర్‌సిపి పోటీనుంచి తప్పుకోవడంతో వైఎస్‌ఆర్‌సిపి ఓట్లు బదిలీ అయ్యి 19.5% ఓట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. 2015లో తిరుపతిలో జరిగిన ఉప ఎన్నికలో కూడా వైఎస్‌ఆర్‌సిపి పోటీనుంచి తప్పుకోవడంతో ఆ ఓట్లన్ని కాంగ్రెస్‌కి బదిలీ అయ్యాయి. 2014 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్‌ఆర్‌సిపికి 44.6% ఓట్లు రాగా, కాంగ్రెస్ కేవలం 2.8 శాతానికే పరిమితమయ్యింది. విభజన తర్వాత కాంగ్రెస్ బలం, బలగం అంతా కాంగ్రెస్ నుంచి జగన్ పెట్టిన వైఎస్‌ఆర్‌సిపికి బదిలీ అయ్యాయని చెప్పడానికి ఇవే నిదర్శనాలు. కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పెరిగినప్పుడు మాత్రమే జగన్ ఆందోళన చెందాలి గానీ, విజయసాయిరెడ్డి లాంటి నాయకులు వెళ్లిపోయినప్పుడు కాదు. ఆర్థిక వనరులు సమకూర్చేవారు, లాబీయింగ్ చేసేవారు ఏ పార్టీకయినా అవసరమే. కానీ వాళ్లను తెర వెనుకకే పరిమితం చేయాలి తప్ప బడా లీడర్లుగా ప్రమోట్ చేయొద్దు. అధ్యక్షుడు అందర్నీ సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటున్నారు అనే భావన కలిగించడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతుంది. ఏనాడు ప్రత్యేక్ష ఎన్నికల్లో గెలవని సాయి రెడ్డి వల్ల ఒక్క ఓటు కూడా రాదు. ఆయన ఒక అవినీతిపరుడు అనేది మిడిల్ క్లాస్ ప్రజల్లో ఒక అభిప్రాయంగా ఉంది. ప్రజల్లో సానుకూల ఇమేజ్ తెచ్చుకోవాలని సాయిరెడ్డి ఏనాడూ ప్రయత్నించలేదు. సాయిరెడ్డితో పాటు కొడలి నాని, అంబటి రాంబాబు, రోజా, జోగి రమేశ్ వంటి నాయకుల దిగజారుడు భాషతో పార్టీకి నష్టం జరిగింది. అజాత శత్రువుగా గుర్తింపు పొందిన అశోక్ గజపతిని వేధించిన తీరును కూడా ప్రజలు అసహ్యించుకున్నారు. సాయిరెడ్డి నిష్క్రమణ వైఎస్‌ఆర్‌సిపి పట్ల ప్రజల్లో ఉన్న ప్రతికూలతను కొంత తగ్గించేందుకు ఉపయోగపడుతుంది. కార్పొరేట్ కంపెనీగా కాకుండా ఒక రాజకీయ పార్టీగా వ్యవహారాలు సాగించాలని, ఈ ఉదంతం నిరూపించింది. 40% ఓటు బ్యాంకు ఉన్న పార్టీని ఎంతమంది వీడిపోయినా అది టీ కప్పులో తుఫాన్ మాత్రమే.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com